
మహామాయ-3
డిటెక్టివ్ & మిస్టరీ నవల
చిత్రగృహం
8
అణాలు
రచన
కనకమేడల

మహామాయ-3

# చిత్రగృహం

(డిటెక్టివ్ & మిస్టరీ నవల)

రచన

కనకమేడల

విజ్ఞాన సాహితి
టి. నగర్ :: మద్రాసు-17.

ప్రథమ ముద్రణ
ఆగస్టు 1956

## చందాదారులు—

మహామాయ సీరియల్‌లో ఎన్ని పుస్తకాలు వెలువడతాయో తెలియచేస్తే చందాదారులుగా చేరతామని అనేక మంది ఉత్తరాలు వ్రాశారు. కొందరు చందాదారులుగా డబ్బు పంపారు. అందుచేత మహామాయ సీరియల్‌కు చందా దారులను ఏర్పరుచుకోవడానికి నిర్ణయించుకున్నాం. మహామాయ సీరియల్‌లో మొత్తం ఇరవైనాలుగు పుస్తకాలు వెలువడ వచ్చునని మా అంచనా. ఈ పుస్తకాలకు రెండు రకాల చందాలను ఏర్పరుస్తున్నాం.

వెల
0-8-0

24 పుస్తకాలకు— పూర్తి చందా
రూ. 12—0—0

12 పుస్తకాలకు— సగం చందా
రూ. 6—0—0

చందాదారులు ఎప్పుడు చేరినా వారు కోరితే మొదటినించి అన్ని పుస్తకాలు పంపించుతాం. సగం చందా కట్టినవారు పన్నెండు పుస్తకాలు అందగానే మిగిలిన పన్నెండు పుస్తకాలకు చందా కట్టాలి. ముఖ్యంగా ఏజెన్సీలు లేని గ్రామాలలోని పాఠకుల కోసం ఈ ఏర్పాటు చేయబడింది.

డైరెక్టర్
విజ్ఞానసాహితి.

ఎం. వి. యస్. ప్రెస్
మద్రాసు—1

మంజుల రాజ్యాన్ని ఆక్రమించుకుని పరిపాలిస్తున్నారు ప్రతాప్ జయంత్‌లు. రాజభవనంలోకి రాత్రివేళ వచ్చిన రూపవతి ఎవరో, ఓ రోజు జరిగిన విచిత్ర సంఘటన ఏమిటో వాళ్ళకు అర్థంకాలేదు. ఈ స్థితిలో కాళి, ప్రతాప్‌ను కిరణ్మయి దగ్గరికని బయల్దేర తీస్తుంది. తర్వాత—

# చిత్రగృహం

ఆ పెద్ద ఇల్లు పాడుపడిన కోటలా ఉంది. చుట్టూ చాలా ఎత్తైన ప్రహరీగోడ. ఆ గోడ ఎక్కిగాని, దూకిగాని లోపలికి ప్రవేశించడం సామాన్యమైన పనికాదు. అందుకెంతో శ్రమ, ఓర్పు నేర్పరితనం కావాలి.

ఇల్లు చాలా పురాతనమైంది. చాలా కాలంగా అందులో ఎవరూ ఉంటున్న లక్షణాలేంలేవు. దానినెవరో ధనవంతులుగాని, రాజవర్గంవారుగాని నిర్మించి ఉండాలనిపిస్తుంది చూడగానే. అందుకు తగినట్టు ఆ ఇంటి గోడలమీద అక్కడక్కడా కనిపించే శిల్ప సౌందర్యం ఎంతో ఆకర్షణీయంగా ఉంది.

ఆ ఇంట్లో కుడి ఎడమప్రక్కల వరుసగా ఎన్నో గదులున్నాయి. మధ్యలో పొడుగాంటి నడవ.

కుడిచేతి ప్రక్క ఉన్న ఒక గదిలో ఇద్దరు యువతులు నేలమీద కూర్చుని మాట్లాడుకుంటున్నారు. వాళ్ళిద్దరూ అందచందాలలో ఒకరికొకరు తీసిపోరు. ఐతే ఆ ఇద్దరిలో

ఒకామె కోమల హృదయం, శరీరం,కలది. రెండవ యువతి దేహ దారుఢ్యం కలిగిన వీరవనిత. ఒకరు కిరణ్మయి. రెండవ యువతి లావణ్య.

'నువ్వు నాకెంతో సహాయం చేశావు. నీ మేలు నేనెన్న టికీ మర్చిపోలేను.' కిరణ్మయి నెమ్మదిగా కృతజ్ఞతా సూచకంగా అంది.

లావణ్య అందమైన ముఖంలో చిరునవ్వుతో ణికిసలాడింది. ఆనందంగా ఒకసారి కిరణ్మయికేసి చూసింది.

ఇందులో నేను చేసిందేమీలేదు. అనుకోకుండా అనేక సంఘటనలు జరిగిపోతుంటాయి. అందులో ఇదొకటి. ఇక నాకోసం నేను చేసుకోవలసిన పనులు చాలా ఉన్నాయి.'

కిరణ్మయి కూడా నవ్వింది.

'నీ ప్రయత్నంకూడా తప్పక నెరవేరుతుంది. ప్రతాప్, జయంత్ నీకు కృతజ్ఞత చూపవలసిందే. వాళ్ళపై అఘాయిత్యం చెయ్య తలపెట్టి, వారిని నువ్వు కాబట్టి ఆపగలిగావు గాని మరొకరాపగలరా?'

'ఐనా——' లావణ్య ఏదో అనబోయి సందేహంగా ఆగింది.

'ఏమీ సందేహించాల్సినఅవసరంలేదు. నువ్వుజయంత్ ను హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నావు. నీలాంటి అందగత్తెను, శౌర్య పరాక్రమాలుగల యువతిని ఎవరు ప్రేమించకుండా ఉండగలరు? జయంత్ నిన్ను తప్పకుండా ప్రేమిస్తాడనే నేననుకుంటున్నా,' కిరణ్మయి అన్నది.

లావణ్య కనురెప్పలు సిగ్గుతో బరువెక్కాయి. నెమ్మదిగా క్రిందికి వాలి పోయాయి.

తిరిగి నవ్వుతూ అంది.

'పడుకునే గదిలోకి అడుగుపెట్టి నువ్వు అతని ఆకర్షించుకోడానికి సఫల ప్రయత్నమే చేశా ం.'

సంభాషణను మార్చింది.

ఇప్పుడు మనమేం చెయ్యాలో! ఈ ఇంట్లో ఇలా ంలం!'

గారి కోసం వెళ్ళిన కాళి ఇంకా రాలేదు. మేం చెయ్యవలసిందీ మాట్లాడుకుందాం, వినా ళ్ళడం నాకేమాత్రం ఇష్టంలేకుండా ఉంది.'

క్రితం మనం ఒకరికొకరం తెలియదు. ఇప్పుడు . విడిపోయింతర్వాత మళ్ళీ ఈ ప్రేమాను యా?'

దయంలో అలా అనుకోకు లావణ్యా! నిన్ను ందుకో ఆనందంగా ఉంది. నాకు అప్తురాలివిలా ఉన్నావు. నాకు చెల్లెళ్ళు లేరుకూడా. నువ్వొక నుకుంటున్నా.'

లావణ్య భుజంమీద చెయ్యి వేసింది. ఆమె చేతిని తీసుకుంది. ఇద్దరూ అలా తన్మయావస్థలో ి.

ది తలుపు తట్టిన చప్పుడైంది. ప్రహారీగోడదాటి ంటి కంతటికీ ముఖద్వారం ఒకటుంది. ఆ తలుపు లికి రావడానికి ఆ తలుపుతప్ప మరో దారిలేదు.

ాళి వచ్చినట్టుంది,' అన్నది కిరణ్మయి.

క్షణం ఆలోచించింది. తలుపుమీద మళ్ళీ .

'బహుశా తలుపుకొట్టేది కాళి కావచ్చు. వినా ఈ ఇంటి విషయం శూరసేనుడి బృందానికి తెలుసు. మంజాలకు, వరూధినికికూడా తెలుసు. మనల్ని ఎవరైనా మోసగించడానికి రావడాని కవకాశం ఉంది,' అన్నది లావణ్య.

'ఐతే నేనే పరీక్షించి తలుపు తీస్తాను. నువ్విక్కడే ఉండు,' అంటూ కిరణ్మయి లేచి గబగబా ముఖద్వారం దగ్గరకు వెళ్ళింది.

ప్రతాప్‌ను చూడాలనే కోరిక ఆమెలో మిక్కుటంగా ఉంది. అందుకే లావణ్యను కాదని తానే స్వయంగా తలుపు తియ్యడానికి వచ్చింది.

తలుపు వెనక ఒక్కక్షణం మౌనంగా నిలబడింది కిరణ్మయి. మళ్ళీ ఎవరో తలుపుకొట్టారు. కిరణ్మయి నెమ్మదిగా అంది.

'ప్రతాప్!'

'సిద్ధం' అవతలివైపునించి జవాబు వినిపించింది. కిరణ్మయి ఆనందానికి హద్దులులేవు. నెమ్మదిగా తలుపుతీసింది. అంతే. ఒక బలమైనచెయ్యి ఆమెను ఒడిసి పట్టుకుంది. కిరణ్మయి ఒక పెద్దకేక పెట్టింది. కాని తలుపువెనక ఉన్న ఆ ఆకారం ఆమెను తన రెండుచేతుల్లోకి తీసుకుని బయటి చీకటిలో లీనమై పోయింది.

కిరణ్మయి కేక వినగానే లావణ్య ముఖద్వారం దగ్గరికి పరుగెత్తుకు వచ్చింది. కిరణ్మయికోసం బయట వెదకింది కాని ఆమె కనిపించలేదు.

అప్పుడే ప్రహరీ గోడదాటి లోపలికి ప్రవేశిస్తున్న కాళి, ప్రతాప్‌లమీద ఆమెదృష్టి పడింది. ఆఇద్దరూ లావణ్యనుసమీ

పించారు. లావణ్యను అక్కడ చూడగానే ప్రతాప్‌కు ఎంతో ఆశ్చర్యం వేసింది.

ఇదంతా మోసమేమో అనుకున్నాడు ప్రతాప్ కాసేపు. లావణ్య దొంగల ముఠా నాయకురాలని తాను ఇదివరకు విన్నాడు. తమకు శత్రుపక్షంలోనిదని అతనికి తెలుసు. ఆ లావణ్య ఇక్కడ ఉంది. అంటే ఈ కాళి అసలు కాళి కాదేమో అని సందేహం కలిగింది ప్రతాప్‌కు. మారువేషాలు వేసుకుని ఇతరుల్ని మోసగించడం ఈ ముఠాకు అలవాటైపోయింది. అలాగే తనను కూడా మోసగించి బంధించటానికే ఈ ప్రయత్నం జరిగిందేమో!

'కిరణ్మయి ఏది?' కాళి ఆత్రుతగా అడిగింది లావణ్యని.

'అదే నేనూ చూస్తున్నాను. ఇప్పుడే ఎవరో ఈ ముఖద్వారం తట్టారు. కిరణ్మయి తలుపు తెరవడానికి వెళ్ళింది. అంతే. నాకో కేక వినిపించింది. నేను పరుగెత్తుకు వచ్చాను. కాని కిరణ్మయి కనిపించలేదు. ఇదంతా ఒక్క క్షణంలో జరిగింది,' లావణ్య విచారంగా అంది.

'కేక నాకూ వినిపించింది. ఎవరిదో అనుకున్నాను,' అన్నాడు ప్రతాప్. లావణ్యమాటలు విన్నతర్వాత ప్రతాప్‌కు వాళ్లమీద నమ్మకం కుదిరింది. ఐతే ఈ లావణ్య ఎవరో అన్న సందేహం అతన్నింకా వీడలేదు. తమకు మిత్రురాలే గాని శత్రువు మాత్రం కాదని నిర్ణయించుకున్నాడు.

'కేక వినిపించగానే నేను అటూ ఇటూ చూశాను. ముసుగు వేసుకున్న ఒక ఆకారం ప్రహరీ గోడ ప్రక్కగా కుడి వైపుకు పారిపోతూ నాకు కనిపించింది. కిరణ్మయిని ఆవ్యక్తి అపహరించి ఉండవచ్చు. వెంటనే అనుసరిద్దాం రండి.' కాళి ఆవేశంతో అంది.

ముగ్గురూ ప్రహరీగోడ దాటి కాళి చెప్పిన ప్రక్కకు పరుగులీశారు. నిశ్శబ్దంగా ఉంది నగరం. జనసంచారం లేని ఆవీధుల్ని దాటుకుంటూ ముగ్గురూ నగరంలోంచి బయటికి వచ్చారు.

నగరానికి నాలుగైదు ఫర్లాంగుల దూరంలో దట్టంగా ఉన్న పొదల దగ్గరగా ఏవో కొన్ని ఆకారాలు అస్పష్టంగా కనిపించాయి వెన్నెల్లో ముగ్గురికీ. ముగ్గురూ ఆ ప్రక్కకు దూకారు.

ఒక పొదచాటున వాళ్లు కొంచెందూరంనించి చూసిన విషాదదృశ్యం వాళ్లను కలవరపరచింది. ప్రతాప్ ఆ ఇద్దరినీ వెనకవదలి వేగంగా ముందుకు పరుగెత్తాడు.

ఆ పొదచాటున తలపై ముసుగువేసుకున్న ఒక భయంకర వ్యక్తి కిరణ్మయిని కత్తితో పొడవబోతున్నాడు. ఏదో బిగ్గరగా అరుస్తున్నాడుకూడా. అతని ప్రక్కనే ముగ్గురు నలుగురు భటులు నిలబడి ఆదృశ్యం చూస్తున్నారు. వాళ్లు ఆముసుగు వ్యక్తి అనుచరులే ఐఉండవచ్చు.

ప్రతాప్ ఆముసుగు వ్యక్తి మీదకి దూకాడు. అతనుకూడా సామాన్యుడు కాడు. ఇద్దరూ ఒకరినొకరు తోసుకుంటూ ఇవతలి మైదానంలోకి వచ్చారు. ప్రతాప్ అతనిచేతిలోని కత్తినిలాగి దూరంగా విసిరివేశాడు. ఇద్దరూకుస్తీ పట్టసాగారు.

కాళి, లావణ్య ప్రతాప్‌మీదకు దూకబోతున్న ముగ్గురు నలుగురు భటులమీద కలియబడ్డారు. కాళి అందులో ఒకతనిని నేలమీద పడగొట్టి అతనిరొమ్ములమీద కూర్చుంది. లావణ్య మరొకతనిని పరలోకానికి పంపింది.

ప్రతాప్ చేతికింద ఎంత బలవంతుడైనా రెండో వ్యక్తి ఎంతసేపని నిలవగలడు! ప్రతాప్ ముష్టియుద్ధంలో అతనిని

పూర్తిగా ఓడించాడు. తీవ్రమైన గాయాలు ఏర్పడడం చేత ఆ వ్యక్తి నేలమీదకి ఒరిగిపోయాడు. సొమ్మసిల్లాడు. క్రమంగా స్పృహ తప్పసాగింది.

ఇదంతా పావుగంటలో జరిగింది. అతనిని పూర్తిగా ఓడించింతర్వాత ప్రతాప్ కిరణ్మయికోసం పొదవైపు చూశాడు. కాని కిరణ్మయి అక్కడ లేదు.

కాళి, లావణ్య తమ ప్రత్యర్థుల్ని ఓడించి విజయ గర్వంతో నిలబడి ఉన్నారు. ఆసందట్లో కిరణ్మయి ఏమైందో వాళ్లూ చూడలేదు. కిరణ్మయికోసం వాళ్లు పొదలచాటున వెదకసాగారు.

## 2

ప్రతాప్, జయంత్ రాజభవనంలోని ఉద్యానవనంలో కూర్చుని ఉన్నారు. చక్కదనాన్ని, సౌరభాన్ని వెదజల్లుతున్న పూల మొక్కలు వాళ్ల కళ్లకు, హృదయాలకు ఆనందాన్ని, శాంతిని చేకూర్చుతున్నాయి. మలయ మారుతం మెల్లగా వీస్తూ శరీరాల్ని పులకరింపచేస్తోంది.

'ఆమె పేరు లావణ్య. కాళినడిగి తెలుసుకున్నాను. ఎంత సౌందర్యవతో అంత శౌర్యపరాక్రమాలు గల యువతి. మనకు స్నేహితురాలే. ఆరోజు మన గది ప్రక్కగదిలో జరిగిన యుద్ధంలో ఈమె ఉందిట. మంజులను, ఆమె సహాయకురాలు వసూధనిని ఓడించి పారద్రోలింది ఈమేనని తెలిసింది. వాళ్లిద్దరూ మనకేదో అపాయం తలపెట్టి వచ్చారట,' ప్రతాప్ అన్నాడు.

జయంత్ సంతోషంగా ఓసారి ప్రతాప్ కేసి చూశాడు. లావణ్య తనహృదయాన్ని ఆకర్షించుతున్న యువతి. ఎంత

చక్కని పేరు. పేరుకుతగిన సౌందర్యం. అంతకుమించిన ధైర్య పరాక్రమాలు. అతని మనస్సులో లావణ్య నిండు స్వరూపం ఓసారి మెరిసింది. జయంత్ ఏదో తన్మయాను భూతిలో ఒక్క క్షణం కళ్లు మూసుకున్నాడు.

'కిరణ్మయిని శూరసేనుడి చేతులలోనుండి విడిపించింది కూడా లావణ్యేనట. యుద్ధతంత్రాలలో ఆమెది అందె వేసిన చెయ్యి,' ప్రతాప్ మళ్లీ అన్నాడు.

'ఇంతకీ కిరణ్మయి ఏమైందీ తెలియలేదుగా,' జయంత్ అడిగాడు సంభాషణను మార్చాలన్న ఉద్దేశంతో.

'నేను, కాళి, లావణ్య ఎవరుచేస్తున్న పనిలో వాళ్లు మునిగి పోయి ఉన్నాం. ఆసమయంలో కిరణ్మయి పాదదగ్గర నే ఉండి ఉండాలి. కాని, ఏమైందీ తెలియదు. ఎవరైనా ఎత్తుకు పోయారనుకోడానికి కూడా నాకు తగిన ఆస్కారం కని పించడంలేదు. ఎవరైనా బలవంతాన ఎత్తుకుపోతూంటే అరవ కుండా ఉంటుందా?'

'కాళి ఎక్కడికి వెళ్ళింది?'

'కిరణ్మయి కోసం వెనుక్కంటూ వెళ్ళిపోయింది. లావణ్య కూడా కాళితో పాటే వెళ్ళింది. పాపం ఆయువతి మనస్సు నీమీదనే ఉన్నదని కాళి అంటోంది,' ప్రతాప్ నవ్వుతూ అన్నాడు.

జయంత్ తలవంచాడు. తాను లావణ్యను ప్రేమిస్తున్నాడూ కాని, ఆమె తనను ప్రేమిస్తున్నదో లేదోనన్న అనుమానం అతనినిపట్టి పీడిస్తోంది. ప్రతాప్ అన్నమాటలు అతని మనస్సుకు ఊరట కలిగించాయి. ఐతే తనమనస్సులోని భావాలను బయ టికి తెలియనీకుండా నెమ్మదిగా ఇలా అన్నాడు.

'ఆమె ఎవరో, తల్లిదండ్రులెవరో, కులగోత్రాదులేమిటో తెలియవుగా.'

ప్రతాప్ మళ్ళీ నవ్వాడు.

'ప్రేమకు కులగోత్రాలకు ఏమీ సంబంధం లేదనుకుంటాను. కెంగరంలోని ఫోటో చూసి నేను కిరణ్మయిని ప్రేమించాను. అప్పటికి కిరణ్మయి ఎవరో, ఆమె కుల గోత్రాలేమిటో, తల్లిదండ్రు లెవరో నాకు తెలియదు. వినా ఆమెను ప్రేమించ కుండా ఉండలేకపోయాను. తర్వాత గదా నాకు తెలి సింది, కిరణ్మయి తండ్రి మనకు తరతరాలుగా శత్రువని. వినా ఇప్పటికీ నేను కిరణ్మయిని ప్రేమించకుండా ఉండ లేక పోతున్నా.'

జయంత్ కూడా ప్రతాప్ త్రోవలోనే ఉన్నాడు. లావణ్య కులగోత్రాల సంగతి నిజాని అతనికక్కరలేదు. అతని హృదయం పూర్తిగా ఆకర్షింపబడింది. అంతే.

జయంత్ ఏమీ మాట్లాడలేదు. కాసేపు ఇద్దరూ తమ తమ ప్రేమ ప్రపంచాలలో మునిగిపోయి మౌనంగా ఉన్నారు.

ఇంతలో భటుడొకడు అక్కడికి వచ్చాడు. జయంత్ దృష్టి అతనికేసి మరలింది.

'ఏం కావాలి?' అని కళ్ళతోనే ప్రశ్నించాడు జయంత్.

'మీకోసం ఎవరో బాబాజీవచ్చారు. అర్జెంటుగా కలుసు కోవాలట. ఆయన్ని వాకిట్లో ఉంచి నేను మీతో చెప్పడా నికి వచ్చాను.'

జయంత్ ప్రతాప్‌కేసి చూశాడు. ప్రతాప్ భటుడు చెప్పిన మాటలన్నీ మౌనంగానే విన్నాడు. ఈ ప్రశాంత పరిస్థితికి ఎవరో భంగం కలిగించడం అతని కేమాత్రం ఇష్టంలేదు.

'ఒక గంటతర్వాత రాజమందిరంలోనే కల్సుకుంటే మంచిదనుకుంటాను. ఇప్పుడీ ప్రశాంత వాతావరణంలో నా కెవరినీ కలుసుకోవాలనిపించడంలేదు,' ప్రతాప్ అన్నాడు.

జయంత్ ఒక్క క్షణం ఆలోచించాడు.

'ఎవరైనా మామూలువ్యక్తి ఐతే తర్వాత కలుసుకోవచ్చుని చెప్పవచ్చు. బాబాజీ అంటున్నాడు భటుడు. సామాన్య వ్యక్తి అయి ఉండకపోవచ్చు. అందుచేత రప్పించి ఒక ఐదు నిమిషాలు మాట్లాడి పంపిస్తే మంచిదని నా ఉద్దేశం. మనకు ఉపయోగకరమైన విషయాలేమైనా తెలిస్తే తెలియవచ్చు,' జయంత్ అన్నాడు.

ప్రతాప్ సరే అన్నాడు. భటుడు వెళ్ళిపోయాడు. కాసే పట్లో గడ్డం మీసాలతో కమండలం చేతబట్టి ఒక బాబాజీ అక్కడికి వచ్చాడు.

'కూర్చోండి,' అన్నాడు జయంత్.

బాబాజీ పద్మాసనం మీద ఆసీనుడై రాజకుమారుల వంక ఓసారి చూశాడు. ఆయన మొఖంలో చిరునవ్వు తాండవించింది.

'మీ మనస్సుల్లో ఉన్న విషయాలన్నీ నేను గ్రహించాను. మీ కో సహాయం చెయ్యాలనే ఉద్దేశంతోనే నేనిక్కడికి వచ్చాను,' అన్నాడు బాబాజీ.

ప్రతాప్, జయంత్ ఒకేసారి బాబాజీ కేసి చూశారు.

'మాకు ఏ విషయంలో సహాయం చేయగలరో చెప్పండి,' జయంత్ అడిగాడు.

'కిరణ్మయి ఎక్కడ ఉందో నాకు తెలుసు,' బాబాజీ తిరిగి అన్నాడు.

ప్రతాప్ ఆశగా ఆనందంగా బాబాజీకేసి చూశాడు. జయంత్ దృష్టి ప్రతాప్ కేసి వెళ్ళింది.

'కిరణ్మయి ఎక్కడుందో చెప్పండి,' ప్రతాప్ ఆతృతగా అడిగాడు.

'ఆ సంగతి తెలుసుకునే ముందు మరో సంగతికూడా మీరు తెలుసుకోవలసి ఉంది.'

ప్రతాప్ జయంత్ ఆశ్చర్యంగా బాబాజీవంక చూస్తూ ఉండి పోయారు.

'ఆ ప్రాచీన గృహంలోంచి కిరణ్మయిని ఎత్తుకుపోయి సంహరించడానికి పూనుకున్న ఆ ముసుగువ్యక్తి ఎవరో మీకు తెలుసా?'

'తెలియదు,' ప్రతాప్ ఆలోచిస్తూ జవాబిచ్చాడు నెమ్మదిగా.

'అతనెవరోనాకు తెలుసు. మంజుల, వరూధిని నాదగ్గరికి వచ్చి, ఆతని వృత్తాంతం చెప్పారు. అతను కిరణ్మయి అన్న. కిరణ్మయి తండ్రికి మీతండ్రికి శత్రుత్వం ఉన్న సంగతి మీకు తెలుసుగా. కిరణ్మయి శత్రురాజకుమారుణ్ణి ప్రేమించి అతనిని పెళ్ళిచేసుకోవడం ఆమె తండ్రికేమాత్రం ఇష్టంలేదు. అందుచేతనే కిరణ్మయి తండ్రినివదలి వేరే ఉంటున్నది కూడా. వినా చివరికి కిరణ్మయి ప్రతాప్‌ను పెళ్ళిచేసుకోబోతున్నదని వినగానే ఆమె తండ్రి అవమానంతో క్రుంగిపోయాడు. కిరణ్మయిని ఎలాగైనా సరే చంపిరమ్మని కొందరు సైనికులతో సహా తన కుమారుణ్ణి పంపాడు. ఇదీ జరిగిన సంగతి.'

'ఇప్పుడతను మాబందిఖానాలో బందీగా ఉన్నాడు. తప్పించుకోడానికి కూడా మార్గంలేదు,' ప్రతాప్ అన్నాడు.

ఒక్కనిమిషం అందరూ మౌనంగా ఉన్నారు. తర్వాత ప్రతాప్ అడిగాడు.

'ఇంతకీ కిరణ్మయి ఎక్కడ ఉందీ, ఎవరిచేతుల్లో బాధ అనుభవిస్తున్నదీ మీరు చెప్పనే లేదు.'

బాబాజీ నెమ్మదిగా నవ్వాడు.

'కిరణ్మయి ఎవరిచేతుల్లోను బాధలనుభవించడం లేదు.

'ఐతే ఎక్కడుంది?'

'రాయదుర్గంలో ఉంది. రాయదుర్గం మహారాజు ఆమెను అపహరించి తీసుకు రమ్మని తన భటులను పంపాడు. కిరణ్మయి అందచందాలను గురించి ఆయన విన్నాడు. తన కుమారుడికిచ్చి ఆమె పెళ్ళి చెయ్యాలని నిశ్చయించుకున్నాడు. అందుకే బలవంతంగా నైనా ఆమెను తీసుకురమ్మని భటులను పంపాడు.'

'ఆభటులు కిరణ్మయిని ఎలా అపహరించారు?' ప్రతాప్ ఔత్సుక్యంతో అడిగాడు.

'వాళ్ళు కిరణ్మయిని వెదకుతూ ఇక్కడికి వచ్చారు. అందులో ఒకతను కిరణ్మయిని బాగా ఎరుగును. రెండు మూడు రోజులుగా వాళ్లు కిరణ్మయిని అపహరించడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. ఆరోజు ఆమె అన్న ఆమెను తీసుకుపోయి పొదచాటున సంహరించబోతున్న సమయంలోనే వాళ్ళక్కడికి చేరుకున్నారు. నేనూ ఆ సమయంలో అక్కడికివచ్చి రహస్యంగా దాక్కున్నాను. మంజులద్వారా కిరణ్మయిని వాళ్ళ అన్న సంహరించబోతున్నాడని వినగానే కిరణ్మయిని రక్షించాలనే ఉద్దేశంతో నేనూ అక్కడికి చేరాను. ఈలోపు ప్రతాప్, కాళీ, లావణ్య అక్కడికి వచ్చారు. వాళ్లు ముగ్గురూ కిరణ్మయి అన్నతోనూ, అతని భటులతోనూ పోరాడుతున్న సమయంలో కిరణ్మయి పొదదగ్గర కంగారుగా అలాగే నిలబడి ఉంది. ఆదేసమయంలో రాయదుర్గం భటులలో ఒకతను పొదచాటునించి ఏదో

మత్తు మందును అకస్మాత్తుగా కిరణ్మయికి వాసన చూపించాడు. ఆమె వెంటనే స్పృహతప్పి నేల మీదికి పడబోయింది. తక్షణం ఆవ్యక్తి ఆమెను పొదివిపట్టుకుని పారిపోయాడు. నేనతన్ని అనుసరించాను. కొద్ది దూరంలో అతని మిగిలిన అనుచరులు నాకు కనిపించారు. వాళ్ళందరూ కిరణ్మయిని రాయదుర్గానికి తీసుకు వెళ్ళారు. ఇదే నేను తెలుసుకున్న విషయం.'

కాసేపు నిశ్శబ్దం. పాపం కిరణ్మయికి కష్టాలమీద కష్టాలు వచ్చి పడుతున్నాయి అనుకున్నాడు ప్రతాప్.

'మంజుల మిమ్మల్ని ఎందుకు కల్సుకుంది?' జయంత్ అనుమానంగా అడిగాడు.

'వేరే ఏదో పనిమీద కల్సుకుంది. నాకు అందరూ కావలసినవాళ్ళే. మంజుల తండ్రి నాకు పరమ మిత్రుడు,' బాబాజీ జవాబిచ్చాడు.

మళ్ళీ నిశ్శబ్దం. ఎవరికీ ఏం మాట్లాడడానికి విషయాలు లేవు. ప్రతాప్ కిరణ్మయిని గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

'సరే. వస్తా,' అంటూ బాబాజీ లేచాడు.

'మా ఆతిథ్యం స్వీకరించి—' జయంత్ ఏదో అనబోతుండగా మధ్యలోనే బాబాజీ అన్నాడు.

'అడవుల్లో ఆకులలములు తినే మాకు రాజభవనాల్లో ఆతిథ్యాలెందుకు జయంత్! ముక్కు మూసుకు జపం చేసుకోవడం, తోటి మానవుల క్షేమైకా సాయం చెయ్యడమే మాపని.'

ప్రతాప్, జయంత్ కూడా లేచారు. బాబాజీ వెళ్ళిపోయాడు. ఆ వెనుకనే రాజకుమారు లిద్దరూ రాజభవనంలోకి ప్రవేశించారు.

రాజభవనంలో ప్రతాప్, జయంత్ ఇద్దరూ కూర్చుని సత్వరకర్తవ్యాన్ని గురించి ఆలోచించ సాగారు. ఇంతలో మంత్రవాది వచ్చి వాళ్ళకు నమస్కారం చేశాడు.

'కూర్చో,' అంటూ ఒక కుర్చీ చూపించాడు జయంత్. ప్రతాప్ కిరణ్మయిని గురించిన అన్ని విషయాలూ మంత్రవాదికి చెప్పి వినిపించాడు.

'ఇప్పుడు మనం చెయ్యవలసిందేమిటి?' ప్రతాప్ చివరికి అడిగాడు మంత్రవాదిని.

'కిరణ్మయిని హింసించాలనే ఉద్దేశంతో వాళ్ళు అపహరించలేదు కాబట్టి ఆమె కెట్టి అపాయమూ సంభవించదు. అందుచేత మనం తొందరపడి ఏ పనీ చెయ్యకుండా తాపీగా ఆలోచించాలి.'

'నాకొకటే ఒక ఉపాయం తోస్తోంది. ఆ కోటమీదకి దండెత్తి దాని నాక్రమించుకోవడమే,' ప్రతాప్ అన్నాడు.

'అది సాధారణమైన పని కాదు. రాయదుర్గం దేశంలో కల్లా పేరుకాంచినకోట. దానిలోకి చొరబడడానికి ఎట్టి దారులూ లేవు. అందులోనూ దాని మహారాజు భుజబలం, సైనికబలం అపారంగా కలవాడు.'

'ఐతే మనం ఆ రాజ్యాన్ని జయించలేమన్నమాట,' ప్రతాప్ ధీమాగా అన్నాడు.

'జయించలేమని నేననడంలేదు. మనసైన్యం తలచుకుంటే ఆకోటలోని ఒక్కొక్క ఇటుకముక్కను పీకి వెయ్యగలదు. ఐతే అందుకు తగిన వ్యవధి కావాలి. అంటే ఒకటి రెండు రోజులలో జరిగే పని కాదిది. ఈ దీర్ఘకాలంలో కిరణ్మయి

మీద వాళ్లు ఎట్టి అపచారమైనా తలపెట్టవచ్చు.' అన్నాడు మంత్రవాది.

'కిరణ్మయిమీద రాయదుర్గం వాళ్లకు ఎట్టి కోపమూ లేదు. ఆమె వాళ్లకు శత్రువూ కాదు. అందుచేత వాళ్ళు ఆమె మీద అపచారం చెయ్యడానికి పూనుకోవలసిన అవసరం లేదు. ఇది నా ఉద్దేశ్యం,' అన్నాడు జయంత్.

'కిరణ్మయికి అపచారం చెయ్యనక్కరలేదు. ఆమెను తన కుమారుని కిచ్చి పెండ్లి చెయ్యడానికే రాయదుర్గం మహారాజు ఇంత ప్రయత్నమూ చేశాడు. ఒకవేళ బలవంతాన ఈ పెళ్ళి జరిపిస్తే,' మంత్రవాది అనుమానంగా అడిగాడు.

'అవును. అప్పుడూ విపత్కర పరిస్థితి ఏర్పడుతుంది. అందుచేత ఆ రాజ్యంమీద దండెత్తి జయించడం మాట అటుంచి ముందు కిరణ్మయిని రక్షించే పనికి మనం పూనుకోవాలి,' అన్నాడు సాభిప్రాయంగా ప్రతాప్.

'ఆపనేదో నేను చూసుకుంటాను,' అన్నాడు మంత్రవాది.

'కిరణ్మయిని అక్కడినుండి విడిపించుకు రాగలవా?' అని అడిగాడు ప్రతాప్ ఆతురతగా.

'కిరణ్మయిని విడిపించుకు రావడంకూడా సాధ్యమయ్యేపని కాదు. ఆ కోటలో రహస్య స్థలంలో ఎందరో భటులు, చెలికత్తెల మధ్య ఉంచబడిన కిరణ్మయిని ఎవరికీ తెలియకుండా తీసుకు రావడం కష్టం.'

'ఐతే ఏంచేస్తానంటావ్?'

'కిరణ్మయి పెళ్ళి జరగకుండా చేస్తాను.'

కిరణ్మయిని తీసుకురాకుండా అదెలా సాధ్యమౌతుంది? జయంత్ ఆతురతగా అడిగాడు.

మంత్రవాది నవ్వాడు. 'నామనస్సులోని విషయాన్ని మీరు గ్రహించలేక పోయారు. వాళ్ళ రాజకుమారుడిని నేను అపహరించి తీసుకువస్తాను.'

ప్రతాప్ ముఖంమీద ఆనందం వెల్లివిరిసింది.

'ఆ పని చేస్తే మనకు ఇంకా కావలసిందేముంది! మన కిరణ్మయి అక్కడఉంటే వాళ్ళ రాజకుమారుడు మనదగ్గరే ఉంటాడు. అప్పుడు కిరణ్మయిమీద వాళ్ళెట్టి అపచారమైనా తలపెడతారనుకోడానికి అవకాశంలేదు.'

'ఈలోగా మనసైన్యం వాళ్ళకోటను ముట్టడించవచ్చు,' అన్నాడు జయంత్.

'ఐతే నువ్వు వెంటనే బయలుదేరి వెళ్ళు,' అని ఆజ్ఞాపించాడు ప్రతాప్ మంత్రవాదిని.

మంత్రవాది అక్కడినుంచి కదిలాడు.

'గుఱ్ఱపుశాలలో నుండి మంచి గుఱ్ఱాన్ని ఏరి తీసుకు వెళ్ళు,' ప్రతాప్ వెనకనించి అన్నాడు.

మంత్రవాది వెళ్ళిపోయాడు. ప్రతాప్, జయంత్ అలాగే కూర్చుని ఆలోచించ సాగారు.

'మనం వెంటనే రాయదుర్గం మీద దండెత్తడానికి తగిన ఏర్పాట్లు చెయ్యాలి,' అన్నాడు జయంత్.

'ఔను. దాన్ని గురించే ఆలోచిస్తున్నాను. ఈ విషయం నాన్నగారికి తెలియ చెయ్యాలా అక్కరలేదా! ఒక రాజ్యం మీద దండెత్తడమంటే తొందరపడి చేయదగిన పని కాదుగా. మంత్రిగారుకూడా ఇక్కడ లేరు. అదీకాక

మనం ఎంత బలవంతులమైనా మనదగ్గర ఎంతో సైన్యం లేనిది లాభం లేదు,' అన్నాడు ప్రతాప్.

'ఐతే వెంటనే నాన్నగారికి కబురు పంపిద్దాం. సర్వ సైన్యంతో రాయదుర్గం మీదకి దండెత్తి వలసిందిగా కోర దాం,' అన్నాడు జయంత్.

అన్నదమ్ములిద్దరూ ఒక్కనిమిషం ఆలోచిస్తూ ఉండి పోయారు.

## 3

రాయదుర్గం చాలా పురాతనమైన కోట. ఎత్తైన కొండ మీద కొండరాళ్లతో నిర్మించబడిన బలమైన దుర్గం. దానికి నాలుగు వైపులాఎత్తైన గోడ. ఆగోడ ముందు లోతైన కందకం, శత్రువులు ఆకోటను సులభంగా జయిం చడం సామాన్యమైన పనికాదు.

కోటను ఆనుకుని నగరంఉంది. చక్కని రాజు పరిపాల నలో సర్వసంపదలతో తులతూగుతున్నది ఆనగరం.

ఇవతలివైపుగా నగరంలో ప్రవేశించడానికి ఒకే ఒక మార్గంఉంది. కోటకొండకు, దాని ప్రక్కనేఉన్న మరొక కొండకు మధ్యఉన్న ఇరుకు సందు. నగరంలోకి ప్రవేశించ డానికి ఆదారినే వెళ్లవలసి ఉంటుంది.

మంత్రవాది జంగమయ్యవేషంధరించి నగరంలోకి ప్రవేశిం చాడు. నగరంలోని వింతల్నీ విశేషాల్నీ చూశాడు. ఒకటి రెండు రోజులు అక్కడక్కడా తిరిగి ఆరాజ్యానికి సంబం ధించిన అనేక ముఖ్యవిషయాలను తెలుసుకున్నాడు.

నగరానికి మధ్యగా ఉన్నది ఎత్తైనశివాలయం. ఆశివాల యాన్ని ఇప్పటి మహారాజు తాతముత్తాతలెవరో నిర్మించారు.

ఐతే దానికి అన్ని హంగులూ కల్పించి దాని నొకతీర్థ స్థలంగా తయారుచేసింది ఇప్పటి రాజు. ఆయన, ఆయన కుమారుడు పరమ శివభక్తులు.

ఆరోజు సాయంకాలం చీకటి పడేవేళకు మంత్రవాది శివాలయంలోకి చేరుకున్నాడు.

ఆ శివాలయంలోకి వచ్చే సాధువులకు, జంగములకు తగిన వసతులను మహారాజు ఏర్పరచాడు. మంత్రవాది ఆలయ సౌందర్యాన్ని ఒకసారి పరికించి తిన్నగా మండపంలోకి వెళ్లి కూర్చున్నాడు. ఆ మండపం చాలా పెద్దది. అందులో ఒక వందమంది సాధువులు విశ్రమించవచ్చు. కాని ప్రస్తుతం అక్కడ ఒకరిద్దరు తప్ప ఎక్కువ మంది లేరు.

మంత్రవాది మండపంలో ఒక ప్రక్కగా కూర్చుని కాసేపు మౌనంగా జపంచేస్తున్న వాడిలా నటించాడు తర్వాత నెమ్మదిగా లేచి దేవాలయంలోకి ఒకసారి తొంగి చూశాడు. తిరిగి ముఖ ద్వారం కేసి అతని దృష్టి వెళ్లింది.

అప్పుడే ముఖద్వారంలోంచి లోపలికి వచ్చిన పూజారి జంగమయ్యను చూడగానే ఆదరంతో నమస్కారంచేశాడు. మంత్రవాది కూడా ప్రత్యభివాదనంచేస్తూ 'జై పరమేశ్వర,' అన్నాడు.

'ఏ ఊరుస్వామీ మీది?' పూజారి అడిగాడు.

'దేశాలెట్టుకు తిరిగే వాడికి నాకు ఊరేమిటి?' అన్నాడు మంత్ర వాది.

'ఇప్పుడెక్కడినించి వస్తున్నారో సెలవివ్వగలరా?'

'వారణాసీనించి వస్తున్నాను. రాయదుర్గం శివాలయం చూడదగిన తీర్థస్థానమని విని ఇక్కడికి వచ్చాను.'

ం. మీ సేవాభాగ్యం నాకు కలిగినందుకు ఆనం
ఈ ఆలయంలోకి వచ్చే సాధుపుంగవుల శుశ్రూ
నియోగించబడ్డాను. మీరిక్కడ నిశ్చింతగా
ుని దర్శించవచ్చు. మీకు కావలసిన ఏర్పాట్లు,
ుతాను. ఏం కావాలో సెలవివ్వండి.'

య్యకు నాకు కావలసినవేముంటాయి బాబూ,
లేదు.'

అంటే కాదు. ఎంతటి సాధువులకైనా ఏదో
సరం లేకుండా పోదు. గంజాయో, నల్లమందో-'
ారి మధ్యలోనే ఆగాడు.
ి చిరునవ్వు నవ్వాడు.

అంతా నాదగ్గరే ఉంది. నాదగ్గర ఉన్న
పపంచంలో మరెక్కడా దొరకదంటే అతి
. తాగితే ఆగంజాయి తాగాలి, లేకపోతే
,

ాడా నవ్వాడు.

ంజాయంటే చాలా పిచ్చిలెండి. ఏదీ ఒకసారి
ుచి చూపిస్తారా.'

ి తన జోలి విప్పాడు. అందులోంచి కొన్ని
ుల్ని తీసిపొడుంచేశాడు. ఇద్దరూ గంజాయి
సేపు ఏవేవో కబుర్లు చెప్పుకున్నారు.

నటు డొకడువచ్చి 'రాజకుమారులు వస్తున్నారు,'
జారితో. పూజారి జంగమయ్య దగ్గర సెలవు
ుమారునికి ఎదురు వెళ్లాడు.

దనించి దిగిన రాజకుమారుడు ఠీవిగా ఆలయం
ప్రవేశించాడు. పూజారి ఎదురువెళ్లి- అతనిని

తీసుకు వచ్చాడు. రాజకుమారునికి వెనక పూజాపుష్పాలను పళ్లెంలో తెస్తున్న దాసి ఆ పళ్లాన్ని పూజారిచేతి కిచ్చి తిరిగి వెళ్లి పోయింది.

పూజారి, రాజకుమారుడు దేవాలయంలోకి ప్రవేశించారు. లోపలికి వెళ్లగానే పూజారి తలుపులు వేసేశాడు. తర్వాత కాసేపటికి ఏవో మంత్రాలు వినిపించాయి. పూజ జరిగి ఉంటుంది. ఆ తర్వాత రాతిమీద కొబ్బరి కాయ కొట్టిన చప్పుడు వినిపించింది.

కొంత సేపటికి తలుపులు తెరచుకున్నాయి. రాజకుమారుడు పూజారి సమర్పించిన ఫలహారం ఆరగిస్తూ బయటికి నడిచాడు. పూజారి ఫలహారాన్ని మండపంలోని సాధువులకు కూడా ఇచ్చి తర్వాత పళ్లాన్ని దాసి చేతికిచ్చాడు.

సందడి తగ్గిపోయింది. పూజారి జంగమయ్య వేషంలో ఉన్న మంత్రవాది దగ్గరకు మరొక గంజాయి పట్టుకోసం వచ్చాడు.

మంత్రవాది చిలుం పూజారికి అందిస్తూ నెమ్మదిగా అడిగాడు.

'రాజకుమారులు రోజూ ఇక్కడికి పూజకోసం వస్తారా?'

'ఔను,' పూజారి జవాబిచ్చాడు.

'అతని పేరు?'

'కిశోర్ రాజకుమారులు.'

'నేనే దేశంలోను మహారాజు, రాజకుమారులు ఇంత దైవ భక్తి కలిగి ఉండడం చూడలేదు. మీనగరాన్ని, మీపద్ధతుల్ని చూస్తే చాలా ముచ్చటగా ఉంది,' అన్నాడు మంత్రవాది ఎంతో ఆప్యాయంగా.

'అందుకే నాలుగురోజులుండి వెళ్లమంటున్నాను,' అన్నాడు పూజారి.

మంత్రవాది మాట్లాడలేదు. గట్టిగా ఒక గంజాయి పట్టు పట్టాడు. క్రమంగా ప్రొద్దుపోయింది. పూజారి మంత్రవాది దగ్గర సెలవు తీసుకుని తన ఇంటికి వెళ్ళిపోయాడు.

అర్ధరాత్రి వేళ లేచి మంత్రవాది ఒకసారి దేవాలయం చుట్టూతిరిగి వచ్చాడు. అన్ని వైపులాఉన్న ద్వారాలు, బయటికి వెళ్ళడానికి ఉన్నమార్గాలు గమనించాడు. తను చెయ్యవలసిన పనినిగురించి ఆలోచించుకుంటూ తిరిగి మండపం దగ్గరకు వచ్చాడు. జోలిలోని తనసామానునంతా ఒకసారి పరీక్షగా చూసుకుని సంతృప్తిగా నవ్వుకుని తిరిగి పవ్వళించాడు.

తెల్లవారింది, మంత్రవాది పగలంతా ఎక్కడో గడిపేశాడు. చీకటిపడే వేళకు తిరిగి దేవాలయమండపం దగ్గరకు చేరుకుని పూజారికోసం ఎదురుచూడ సాగాడు.

పూజారి తిన్నగా జంగమయ్య వేషంలో ఉన్న మంత్రవాది దగ్గరకు వచ్చాడు.

'పగలంతా ఎక్కడికి వెళ్లారు? నగరంలో విశేషాలేమైనా చూశారా?' అని అడిగాడు పూజారి.

'చూడకేం! ఇవ్వాళ నగరంలోని అనేకమంది సాధుపుంగవుల్ని కలుసుకున్నాను. నగరాన్ని కూడా కళ్లారా చూశాను. ఇంత అందమైన నగరం మరొకటి లేదంటే నమ్మండి!' అన్నాడు మంత్రవాది.

'ఐతే మావూరు మీకు నచ్చిందన్నమాట,' పూజారి ఆనందంగా అన్నాడు.

మంత్రవాది చిరునవ్వు నవ్వాడు. విషయాన్ని మారుస్తూ ఇలా అన్నాడు.

'దేవాలయమంతా ఒకసారి చూడాలనుకుంటున్నాను. చుట్టూ ఒకసారి తిరిగివద్దాం' అన్నాడు మంత్రవాది.

'అందుకు అభ్యంతర మేముంది' అంటూ పూజారి లేచాడు.

నెమ్మదిగా ఇద్దరూ దేవాలయం వెనుక ప్రక్కకు నడిచారు.

మంత్రవాది నాలుగువైపులా చూశాడు. ఆ చుట్టుపట్ల ఎవరూ లేరు. ఆ ప్రదేశమంతా ప్రశాంతంగా ఉంది. దేవాలయ శిఖరం కేసి చూస్తూ మంత్రవాది తన గంజాయి చిలుం బయటికి తీశాడు. దాంట్లో కొంత గంజాయి పొడుం కూరి నిప్పు వెలిగించాడు. తన ప్రక్కనే ఉన్న పూజారివంక ఒకసారి చూశాడు.

'మీరన్నట్టే మీ గంజాయి చాలా రుచిగా ఉందనుమండీ' అన్నాడు పూజారి ఆశగా మంత్రవాదివంక చూస్తూ.

'ఐతే కానీండి. ఒక గుక్క పీల్చండి' అంటూ మంత్రవాది తన చేతిలోని చిలుంను తను పీల్చకుండానే పూజారి కందించాడు.

గట్టిగా ఆశకొద్దీ ఒక గంజాయి పట్టుపట్టాడు పూజారి. అంతే ఊపిరి ఆడలేదు. ఒళ్లు తిరిగినట్టయింది. స్పృహతప్పి నేలమీదికి ఒరిగిపోయాడు.

మంత్రవాది వెంటనే అతనిని ఒకప్రక్కగా ఉన్న కొట్లోకి తీసుకుపోయి చీకట్లో పడేశాడు. అతని దుస్తులన్నీ తను ధరించి పూజారిలా తయారయ్యాడు. ఏదో ఆలోచిస్తూ అటూ ఇటూ పచార్లు చేయసాగాడు. పావుగంట గడిచింది.

రాజకుమారుని ఆగమన వార్త తెలియజేశాడు భటుడు. పూజారి వేషంలో ఉన్న మంత్రవాది రాజకుమారునికి ఎదురు వెళ్లి దాని అందించిన పళ్లాన్ని అందుకుని దేవాలయం లోపలికి రాజకుమారుణ్ని తీసుకువెళ్లాడు. వెనక తలుపులు మూసివేశాడు.

మామూలుగా పూజారి చేసే పద్ధతిలోనే రాజకుమారునికి ఎట్టి అనుమానమూ కలగకుండా పూజచేసిన మంత్రాలు చదివాడు. కొబ్బరికాయ కొట్టి ఫలహారం తయారు చేశాడు. రాజకుమారుడు చూడకుండా ఆ ఫలహారంలో తన దగ్గర ఉన్న మత్తుమందు కలిపాడు.

ఆ ఫలహారం స్వీకరించిన కిశోర్ వెంటనే స్పృహతప్పిపోయాడు. మంత్రవాది వెంటనే తన దగ్గర ఉన్న గుడ్డలో రాజకుమారుణ్ని మూటకట్టి వెనక తలుపులు తెరచుకొని వెలికి వచ్చాడు. చీకట్లో ఎవరికీ కనిపించకుండా నడుస్తూ చివరికి నగరంలోంచి బయటపడ్డాడు.

## 4

వాతావరణం ప్రశాంతంగా ఉంది. మనస్సుకు శరీరానికి గిలిగింతలు పెడుతున్నాయి ఆలోచనలు, గాలితూపులు. కిరణ్మయి తనగది వాకిట కూర్చుని ఆలోచిస్తోంది. చుట్టుప్రక్కల ఎవరూ లేరు.

ఆ గదిచుట్టూ చాలా గదులున్నాయి. అందులో తనలాంటి యువతులు కొందరున్నారు. ఈ గదులన్నిటి చుట్టూ కట్టుదిట్టంగా కాపలా ఏర్పాటు చేయబడింది.

ఇక్కడి రాజకుమారుడితో తన వివాహం చెయ్యడానికి ఎత్తుకు వచ్చారని తెలియగానే కిరణ్మయి దుఃఖానికి అంతులేక పోయింది. తానక్కడినించి తప్పించుకు పోవడానికి మార్గంలేదు కొబట్టి మరణమే శరణమనుకున్నది చివరికి

మేఘావృతమైన ఆకాశం క్షణంలో స్వచ్ఛంగా ఐనట్టు కిరణ్మయి నిరాశ తొలగిపోయి ఆశాంకురాలు ఆమె హృదయంలో మొలకెత్తాయి. రాజకుమారుణ్ని ఎవరో అపహరించారన్న వార్త ఆ నోటా ఆనోటా ఆమెదాకా వచ్చింది.

తమ గూఢచారులే ఈ పనిచేసి ఉంటారనుకున్నది కిరణ్మయి. కాబట్టి తనకిక భయంలేదు, తననుకూడా ఏదో ఒక ఒక విధంగా వాళ్ళు విడిపించకపోరు. ఆమెకు ధైర్యం కలిగింది. వాకిట కూర్చుని ప్రతాప్‌నుగురించి ఆలోచించ సాగింది.

క్రమంగా చీకటిపడింది. మామూలు వేషంలో ఉన్న ఒక యువతి కిరణ్మయి దగ్గరకువచ్చి నిలబడింది. చాల సేపటి వరకు కిరణ్మయి తన ఆలోచనల్లో మునిగి అటు చూడనేలేదు.

'ఏమిటి దీర్ఘంగా ఆలోచిస్తున్నారు?' ఆ యువతి అడిగింది. కిరణ్మయి తలెత్తి చూసింది.

'ఎంతసేపయింది కుంతీ, వచ్చి.'

'ఇప్పుడే వచ్చాను. మీరేదో దీర్ఘాలోచనలో మునిగిపోయి ఉన్నారు.'

కిరణ్మయి సుందరవదనంలో మందహాసం వెల్లివిరిసింది. అబద్ధమాడింది.

'పార్వతిని గురించి ఆలోచిస్తున్నాను. నన్ను మోసగించడానికి ఆమె ఎందుకు ప్రయత్నిస్తున్నదా అని.'

'ఇందులో ఆలోచించవలసిందేముంది? మిమ్మల్ని తన మార్గంనించి తొలగించుకోవడమే ఆమె ఉద్దేశం.'

'అంటే,'

'అంటే ఏమీలేదు. పార్వతి కూడా ఇక్కడికి మీలాగే తీసుకురాబడింది. రాజకుమారుడికిచ్చి ఆమె పెళ్ళి చెయ్యా

అనుకున్నారు. అది ఆమె కిష్టమే. రాకుమారుణ్ణి ఆమె ప్రేమిస్తోంది. కాని మహారాజు ఇప్పుడు మిమ్మల్ని తెప్పించారు. మీరు పార్వతికంటే అందమైన వారని ఆమెకు తెలుసు. మిమ్మల్నే యువరాణిగా చేస్తారని పార్వతి అనుకుంది. అప్పుడు తాను రాజకుమారుణ్ణి వివాహమాడడం అసంభవం. అందుచేత మిమ్మల్ని ఎలాగైనాసరే హతమారిస్తే తన ప్రయత్నం నెరవేరవచ్చు.'

కిరణ్మయి కుంతికేసి చూసింది.

'ఇదంతా నాకు తెలియదు. నేనామె మాటల్లో పడి పోయాను. నన్నిక్కడినించి విడిపిస్తానంది. తాను కూడా బయట పడడానికే ప్రయత్నిస్తున్నానంది. నిజమేననుకున్నాను నేను. సరిగ్గా సమయానికి నువ్వువచ్చి నన్ను కాపాడావు.'

'ఈ ఖైదులోంచి విడిపిస్తానని ఆమె మిమ్మల్ని ఏదో రహస్య స్థలంలోకి తీసుకెళ్ళాలనుకుంది. అక్కడ మిమ్మల్ని మట్టు పెట్టాలని ఆమె ఉద్దేశం. లేకపోతే ఆమె ఇక్కడినించి మిమ్మల్ని ఎలా విడిపించగలదు. అది ఎంతటి మహావీరులకైనా సాధ్యం కాని పని.'

కిరణ్మయి ఒక్క క్షణం మౌనంగా ఆలోచించింది.

'నీమీదే నమ్మకముంచాను. నువ్వే నన్ను కాపాడతావను కుంటున్నా. నువ్వు ఏది చెయ్యమంటే అది చేస్తా,' అన్నది కిరణ్మయి.

'నేను మిమ్మల్ని అపాయాలనుండి కాపాడడానికే శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. మీరు మాత్రం పార్వతి విషయంలో జాగ్రత్తగా ఉండండి. ఆమె తప్ప మీకిక్కడ వేరె శత్రువు లెవరూ లేరు.' అన్నది కుంతి.

ఇంతలో పార్వతి అక్కడికి చిరునవ్వు నవ్వుతూ వచ్చింది. ఆమె ముఖంలో చిరునవ్వు చూడగానే కుంతి ఎందుకో ఖంగారు పడింది. కిరణ్మయి ఇద్దరివంకా చూస్తూ కూర్చుంది.

'ఇద్దరూ ఏవో ముఖ్యవిషయాలు మాట్లాడుకుంటున్నట్టున్నారు. మధ్యలో నేను అడ్డురావడం నాకూ ఇష్టంలేదు. కాని కుంతితో పనుండి వచ్చాను,' అన్నది పార్వతి.

కుంతి పార్వతి వంక ఆశ్చర్యంగా చూసింది.

'నీకోసం ఎవరో వచ్చారుకుంతీ! అక్కడకూడా నీకోసం వెదకుతున్నాడు. అతని పుస్తకం ఎవరోనువ్వు ఎత్తుకు వచ్చావట. బంగారపురేకుల మీద రాసి ఉన్నదట. స్వర్ణగ్రంథం కాబోలు,' అన్నదిపార్వతి కుంతిముఖంకేసి పరీక్షగా చూస్తూ.

ఆమాట వినగానే కుంతి తెలతెల పోయింది. ఆమె ముఖంలో కత్తివాటుకు నెత్తురుచుక్క లేదు. ఏదో భయం ఆమెను పూర్తిగా ఆవరించింది. శరీరమంతా ఒక్కసారి కంపించినట్టయింది. నోటి వెంట మాటరావడంలేదు. ప్రాణం పోయినదానిలా ఒకసారి పార్వతి ముఖంకేసి చూసింది. పార్వతి ఇంకానవ్వుతూనే ఉంది.

కిరణ్మయికిదంతా అర్థంకావడంలేదు. పార్వతి అన్న మాటలలో ఉన్న రహస్యమేమిటో! కుంతికి, పార్వతికి ఎప్పుడూ పడదు. వాళ్ళిద్దరూపరస్పరం ఒకరినొకరు బాధించుకోడానికి ప్రయత్నిస్తుంటారు.

కుంతి నెమ్మదిగా లేచింది. ఏమీ మాట్లాడలేదు. అక్కడినించి అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళిపోయింది. పార్వతి వెళ్ళిపోతున్న కుంతికేసి చూసి బిగ్గరగా నవ్వింది.

'దీని పొగరణగింది. ఎన్నాళ్లనించో నన్ను బాధిస్తోంది. ఈ దెబ్బతో చచ్చిన తాచుపాములా అయింది. ఇక ఎప్పుడూ వాజోలికి రాదు,' అన్నది పార్వతి కిరణ్మయితో. కుంతిని జయించగలిగాననన్న ఆనందం పార్వతి ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది.

స్వర్ణగ్రంథం-కుంతిని భయపెట్టిన ఆ గ్రంథం-రహస్యమేమిటో తెలుసుకోవాలని కిరణ్మయికి ఆతురతగా ఉంది.

'చూడు పార్వతీ, మీరిద్దరూ ఇలా ఎప్పుడూ దెబ్బలాడుకోవడం నాకేమీ నచ్చలేదు. ఇంతకీ మీ ఇద్దరిలో ఎవరు మంచివాళ్లో, ఎవరు చెడ్డవాళ్ళో నాకు తెలియకుండా ఉంది.'

'చెడ్డవాళ్ళ మాటలు వింటూంటే మంచి వాళ్లెవరో ఎలా తెలుస్తుంది. నేనూ మీలాగే ఇక్కడ బంధింపబడ్డాను. ఈ బందిఖానాలోంచి బయటపడాలని శతవిధాల ప్రయత్నిస్తున్నాను. అందుకు నాకు సహాయంచేసే వాళ్లుకూడా ఉన్నారు. కాని ఈకుంతి నాకు ప్రతిపనిలోను అడ్డు తగులుతోంది. నా ప్రయత్నం నెరవేరకుండా చేస్తోంది. ఇంకా దీనిపని పట్టడం కాలేదు,' అన్నది పార్వతి కసిగా.

'మరి కుంతి నన్ను విడిపిస్తానంటున్నది. ఎలా విడిపించగలదు !'

'అబద్ధం. అది చెప్పేదంతా అబద్ధం. ఇక్కడి వాళ్లెవరూ బయటికి తప్పించుకు పోకుండా చూడడమే దానిపని. అలాంటప్పుడు మిమ్మల్ని ఎలా విడిపిస్తుంది ?'

'అదంతా నాకు తెలియదు,' కిరణ్మయి ముభావంగా అన్నది.

'మీరు ఒట్టి అమాయకులు. ఎవరేమాట చెప్పినా మీరు విని మోసపోతారు. ఈకోట చాలా విచిత్రమైంది. ఇందులో అనేక చిత్ర గృహాలున్నాయి. ఇక్కడ నిత్యం అనేక విచిత్ర కృత్యాలు జరుగుతుంటాయి. కుంతికి ఇక్కడేదో పనివుంది. ఆపని సాధించుకోవడం కోసం మీ అవసరం ఉండి ఉంటుంది. అందుకోసమే మీచుట్టూ తిరుగుతోంది. ఎందుకైనా జాగ్రత్తగా ఉండడం మంచిది.'

పార్వతి మాటలు కిరణ్మయి హృదయంలో సంచలనం కలిగించాయి. ఈ ఇద్దరిలో ఎవరిని నమ్మడానికి తనకు వీలు కాకుండా ఉంది.

'ఐతే కుంతి నన్నేం చేస్తుందంటావ్?'

'ఏంచేసినా చెయ్యొచ్చు. తనపని నెరవేర్చుకోవడం కోసం మిమ్మల్ని బలిచేసినా ఆశ్చర్యమేం లేదు.'

కిరణ్మయి కంగారుగా తలెత్తి పార్వతి వంక చూసింది. ఈ సంభాషణను ఇంతటితో ముగించాలనుకున్నది.

'కుంతిని భయపెట్టిన ఆస్వర్ణగ్రంథం రహస్య మేమిటో తెలుసుకోవాలని ఉంది,' పార్వతిని అడిగింది.

పార్వతి నవ్వింది.

'ఆరహస్యమేమిటో పూర్తిగా నాకూ తెలియదు. ఒకాయన నాకాసంగతి చెప్పాడు. వివరాలు మాత్రం చెప్పడానికి అంగీకరించలేదు,' అన్నది.

కిరణ్మయి మాట్లాడలేదు. ఏదో దిగులుతో బాధగా తల వంచుకుంది. పార్వతి మౌనంగా అక్కడినించి వెళ్ళిపోయింది. కిరణ్మయి కాసేపటివరకు కదలలేదు.

నరేంద్ర మహారాజు సైన్యం రాయదుర్గంమీదకి దండెత్తి వచ్చింది. సర్వసైన్యాధిపతివిక్రమ్, మహామంత్రితంత్రవహి, మహారాజుకూడా సైన్యంతోపాటు వచ్చారు.

రాయదుర్గానికి సమీపంలోని అడవిలో దండు విడిసింది. డేరాలనేకం నిర్మించబడినాయి. ఆ డేరాలలో సైన్యమంతా సర్దుకుంది. కొన్ని ప్రత్యేకమైన డేరాలలో మహారాజు, మహామంత్రి, సర్వసైన్యాధిపతికి స్థావరాలు ఏర్పాటు చేయబడినాయి.

మరునాటి ఉదయానికల్లా మధ్రదేశాన్నుంచి ప్రతాప్, జయంత్, నేపాళి కొంత సైన్యంతో బయలుదేరి వచ్చారు. వాళ్ళకుకూడా ప్రత్యేకమైన డేరాలు ఏర్పాటు చేయబడినాయి.

సాయంకాలం మహారాజు, రాజకుమారులతోను, మహామంత్రి, విక్రమ్‌తోను కొంతసేపు మంతనాలు జరిపాడు. ఆ తర్వాత ఒకలేఖ రాయదుర్గం మహారాజుపేర వ్రాయించి పంపాడు. అందులో ఈ సమాచారాలు తెలియ చేయబడినాయి.

శ్రీ శ్రీ శ్రీ రాయదుర్గం మహారాజుగారికి,

మా పరిపాలనాధికారంలో ఉన్న మధ్రదేశపు హద్దులలో ప్రవేశించి మీ భటులు మాకు సంబంధించిన కిరణ్మయి అనే యువతిని అపహరించి మీ కోటకు తీసుకువచ్చారు. ఒకవేళ ఈపని మనః పూర్వకంగా కాకుండా తలవని తలంపుగా జరిగి ఉంటే మాకు క్షమాపణలు తెలియచేస్తూ కిరణ్మయిని విడిచి చేయవలసిందిగా కోరుతున్నాం. మీ రాకుమారుడు కిశోర్ మావద్ద బందీగా ఉన్నాడు. కిరణ్మయిని మీరు విడచి వేయ

గానే మేం [అతనిని విడచి వేయగలం. లేనియెడల మాతో యుద్ధానికి రావలసిందిగా ఇందుమూలంగా తెలియ చేస్తున్నాం.

నరేంద్ర మహారాజు.

ఈ లేఖ చదువుతున్న రాయదుర్గం మహారాజుకు ఒళ్ళు మండిపోయింది. విపరీతమైన కోపంవచ్చింది. తన దుర్గాన్ని ఎవరూ జయించలేరన్న ధైర్యం అతనికుంది. వెంటనే తన మంత్రితోను, సేనాధిపతితోను సంప్రదించి నరేంద్ర మహారాజుకు ఒక లేఖ పంపాడు.

నరేంద్ర మహారాజుగారికి,

మీరు పంపిన లేఖలోని విషయాలు తెలిశాయి. మా బల పరాక్రమాలు తెలియచేయడానికి తగిన అదనును కల్పించినందుకు ధన్యవాదాలు. ఎట్టిపరిస్థితులలోను మేం కిరణ్మయిని తిరిగి మీ కప్పగించ తల్చుకోలేదు. మీతో యుద్ధం చెయ్యడానికి మేం వెనుకాడడంలేదు.

రాయదుర్గం మహారాజు.

ఇరు పక్షాలవారు యుద్ధానికి సిద్ధంగానే ఉన్నారు. ఎవరి భుజబలాలను వారు చూపడానికి కుతూహల పడుతున్నారు. రెండూశక్తివంతమైన రాజ్యాలు. ఇద్దరూ పరాక్రమవంతులైన మహారాజులు. ఇద్దరిదీ అపారమైన సైన్యబలం.

ఆరాత్రి అందరూ గాఢనిద్రలో ఉన్నారు. ప్రతాప్ తన

ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన డేరాలన్నీ వరుసగా ఉన్నాయి. అందులో ప్రతాప్‌ది మొదటిది, దానికి రెండో ప్రక్క డేరాలు లేవు. వెనక, ముందుకూడా ఖాళీస్థలం తప్ప మరేంలేదు. డేరాముందు కాపలా కాస్తున్న మనిషి హుషారుగా అటూ ఇటూ తిరుగుతున్నాడు. అప్పుడప్పుడూ డేరా చుట్టూ ఓసారి తిరిగి వస్తున్నాడు.

ఇంతలో ఒకవ్యక్తి నెమ్మదిగా ప్రతాప్ డేరా దగ్గరికి వచ్చాడు. కాపలామనిషి అతనివంక ఓసారిచూసి 'ఏంకావాలి?' అని అడిగాడు.

'నేను మధ్రదేశాన్నించి వస్తున్నాను. గూఢచారిని. వెంటనే ప్రతాప్ గారిని కలుసుకోవాలి. అత్యవసరమైన విషయాలు మాట్లాడాలి,' అన్నాడావ్యక్తి.

కాపలా మనిషి కాసేపాలోచించాడు.

'ప్రతాప్ గారు గాఢ నిద్రలో ఉన్నారు.'

'ఐనాసరే. ఆయన్ని లేపి ఈ అవసరమైన విషయాలు మాట్లాడాలి. ముఖ్యమైన రాచకార్యాలు.'

గూఢచారులు అర్ధరాత్రివేళ వచ్చినావాళ్ళను లోపలికి ప్రవేశపెట్టవలసిందిగా మహారాజు గారి అనుమతి. అందుచేత ఏమీ జంకకుండా కాపలా మనిషి ఆవ్యక్తిని డేరా లోపలికి తీసుకుపోవడానికిపూనుకున్నాడు.

'సరే, రండి,' అంటూ కాపలా మనిషి వెనక్కి తిరిగాడు. ఆవ్యక్తి అతని వెనకే ఒకడుగు వేశాడు. డేరాలో అడుగు పడింది ముందు కాపలా మనిషి. వెనక ఆవ్యక్తి. ప్రతాప్ ఉన్నచోటిని సమీపించబోతుండగా ఆవ్యక్తి. తనజేబు

లోంచి ఏదో పదార్థాన్ని తీసి కాపలామనిషి చూడకుండా డేరా మధ్యకి విసిరాడు. తాను మరొకవస్తువును తీసి ముక్కు దగ్గర ఉంచుకున్నాడు.

డేరామధ్యగా విసరింది విషపదార్థం. ప్రాణాపాయకరమైంది కాకపోయినా తక్షణం స్పృహ తప్పేట్టు చేస్తుంది.

కాపలా మనిషి ఉన్న ఫళంగా నేలమీదకి ఒరిగిపోయాడు. ఆ వ్యక్తి ముక్కు దగ్గర ఆ విషానికి విరుగుడు ఉంచుకోవడం వల్ల అతనికి స్పృహ తప్పలేదు. అతను గబగబా ప్రతాప్ దగ్గరికి వెళ్ళాడు. ముక్కు దగ్గర వేలుపెట్టి చూశాడు.

ప్రతాప్‌కు కూడా స్పృహ తప్పినట్టు అతను గ్రహించాడు. వెంటనే అక్కడ ఉన్న ఒక దుప్పటిలో చుట్టి భుజాన వేసుకుని డేరాలోంచి బయట పడ్డాడు.

కాసేపట్లో అక్కడికి ఒక ఫర్లాంగు దూరంలో చెట్టుకు కట్టబడి ఉన్న తన గుఱ్ఱం దగ్గరికి చేరాడు.

గుఱ్ఱంమీద అమూటతో సహా ఎక్కి రాయదుర్గం వైపుకు దారి తీశాడా వ్యక్తి. గుఱ్ఱం నాలుగుకాళ్ళమీద పరుగెడుతోంది. విజయం సాధించగలిగినందుకావ్యక్తి ఎంతో ఆనందంగా ఉన్నాడు.

కొంతదూరం వెళ్ళేసరికి అతనికి వెనకనించి మరోగుఱ్ఱపు డెక్కల చప్పుడు వినిపించింది. ఎవరో తనను వెంటాడుతున్నారని అతను భయపడ్డాడు. వెనక్కి తిరిగి చూశాడు. దూరంగా చెట్లచాటునించి బాణంలా దూసుకువస్తోందా

వల్ల, దుప్పట్లో ఉన్న ప్రతాప్‌ను సరిగా చూసుకోవలసి రావడంవల్ల, అతను గుర్రాన్ని మరింత వేగంగా నడపలేక పోయాడు.

వెనుక గుర్రం సమీపిస్తోంది. అది దగ్గరకు వస్తున్న కొద్దీ ఆచప్పుడు ఇతని హృదయంలో రణ ధ్వనిచేయ సాగింది. ఒక సారి వెనక్కి తిరిగి చూశాడు, వెనక గుర్రంమీద వస్తున్నది. పురుషుడు కాదు. ఒక అందమైన యువతి. అంత అందమైన యువతిని అతను అంతకుముందు ఎన్నడూ చూసి ఉండలేదు.

ఆ వ్యక్తికి కొంచెం ధైర్యం కలిగింది. ఒక స్త్రీని జయించ లేనా అనుకున్నాడు. ఐనాగుర్రాన్ని మరోసారి అదిలించాడు.

'ఆగు. లేకపోతే తల ఎగిరి పోతుంది.' వెనుకనుంచి కేక వినిపించింది.

ముందు వెళ్తున్న వ్యక్తి తనగుర్రాన్ని ఆపలేదు. ముందుకు పోతున్నాడు. కాసేపట్లో వెనుక గుర్రం ముందు గుర్రానికి ప్రక్కగా దూసుకు వచ్చేసింది.

చిమ్మచీకట్లో కత్తులు మెరిశాయి. ఒకదాని నొకటి ఢీ కొన్నాయి. గుర్రాలుపోతూనే ఉన్నాయి. కత్తియుద్ధం జరుగుతూనే ఉంది.

ఆయువతి సామాన్యమైనది కాదు. ఆ వ్యక్తి ఆమెచేతిలో ఓడిపోయాడు. అతని తల ఎగిరి కిందపడి పోయింది. అతని చేతిలోఉన్న ప్రతాప్ అతని మొండెంతో సహా క్రిందికి జారాడు.

రెండు గుర్రాలూ ఆగాయి. ఆయువతి తనగుర్రం మీద నుంచి దిగి ప్రతాప్ ఉన్న మూట దగ్గరకు వచ్చింది. దుప్పటి విప్పి అతన్ని సాఫీగా పడుకోబెట్టింది. అతను ఇంకా స్పృహ తప్పి ఉన్నాడు. స్పృహ ఎప్పటికివస్తుందో ఆయువతికి తెలి యదు.

ప్రతాప్‌ను తీసుకువస్తున్న ఆవ్యక్తి జేబుల్లో తడిమి కాసే పటికి ఏదో వస్తువును బయటికి లాగింది ఆయువతి. దానిని తీసుకువచ్చి ప్రతాప్‌కు వాసన చూపించింది.

ప్రతాప్ కదిలాడు. గట్టిగా ఒకసారిగాలి పీల్చాడు. కళ్లు తెరచి చుట్టూచూశాడు. ఒక్కసారిగా లేచి కూర్చున్నాడు.

తలలేని మొండెం, రెండు గుర్రాలు, అందాలరాశియైన ఆయువతి అతన్ని ఆశ్చర్యంలో ముంచెత్తాయి.

'ఇదంతా ఏమిటి? నన్నిక్కడికి ఎవరుతీసుకు వచ్చారు?' ఎదురుగా చిరునవ్వులు చిందిస్తూ నిలబడిన ఆయువతిని అడిగాడు ప్రతాప్.

'తెలియడంలేదూ, ఈ వ్యక్తి మిమ్మల్నిమీ డేరాలోనుంచి అపహరించి తీసుకువస్తున్నాడు. నేనతనికిఅడ్డుతగిలి మిమ్మల్ని విడిపించాను,' అన్నదా యువతి.

'ప్రతాప్ ఆ యువతివంక కృతజ్ఞతతో చూశాడు. నన్ను కాపాడినందుకు మీకేదైనా బహుమతి ఇవ్వాలనుకుంటు న్నాను. ఏం కావాలో అడుగు' అన్నాడు ప్రతాప్.

ఆ యువతి ఆనందంగా నవ్వింది.

'నేను కోరిందేదైనా మీరివ్వగలరా?'

'తప్పకుండా.'

'మళ్లీ మీరు మాట తప్పకూడదు.'

'నేను క్షత్రియుణ్ణి. క్షత్రియులు [illegible]

ప్రతాప్ ఆమెకేసి విచిత్రంగా చూశాడు.

'నన్ను ఆపదలోంచి రక్షించిన నువ్వెవరవో ఇంతకీ చెప్పనేలేదు.'

'ఆ సంగతి మీ కవసరంలేదు. నేనెవరో తెలుసుకొని కూడా మీకేం ప్రయోజనంలేదు.'

ప్రతాప్ మాట్లాడలేదు. ఒకసారి చుట్టూ కలయచూశాడు ఆ యువతి ఇంకేమీ మాట్లాడకుండా తనగుఱ్ఱం ఎక్కింది.

'ఇదిగో ఈ గుఱ్ఱంమీద మీడేరాలను చేరుకోండి,' అని ఆమె తనగుఱ్ఱాన్ని అదలించింది. గుఱ్ఱం క్షణంలో ఎగిరి పోయింది. ప్రతాప్ అవైపే చూస్తూ కాసేపు నిశ్చలంగా నిలబడ్డాడు.

ఇంతకీ ఆ యువతి ఎవరో, తనకు శత్రువో, మిత్రురాలో అతనికి తెలియదు. శత్రువైతే తనను మరో వ్యక్తి చేతినుండి ఎందుకు కాపాడుతుంది! కాపాడినా తనను తీసుకుపోయి బంధిస్తుంది కాని ఎందుకు వదలివేస్తుంది! శత్రువుకాక మిత్రురాలైతే డేరాలదాకా తనను పంపకుండా, కనీసం దారైనా చెప్పకుండా ఎందుకు వెళ్ళిపోతుంది! మిత్రపక్షంలోదైతే తన సంగతి చెప్పడానికభ్యంతర మేముంటుంది!

ప్రతాప్ ఆలోచిస్తూ ఆ గుఱ్ఱంవెళ్ళిన వైపు చూశాడు. ఆ గుఱ్ఱం కనుచూపు దాటిపోయింది. ఎక్కడా కనిపించడం లేదు. మళ్ళీ చుట్టూ ఒకసారి కలయచూశాడు.

అడవితప్ప అతనికింకేమీ కనిపించలేదు. ఎటు వెళ్ళడానికి కాలిదారి కనిపించలేదు.

చంద్రుడు ఆకాశంలోకి అప్పుడే ప్రవేశిస్తున్నాడు. మసక వెన్నెల దిగంతాల నాక్రమిస్తోంది. ముందు నిలబడి ఉన్న గుఱ్ఱంమీదికి దూకి ప్రతాప్ దానిని గట్టిగా అదలించాడు.

దారికోసం వెతుక్కుంటూ ప్రతాప్ గుఱ్ఱంమీద అటూ ఇటూ తిరగసాగాడు. అతనికి ఎటువైపుకు వెళ్ళడానికి దారి కనిపించడంలేదు. దాహం వేస్తోంది. నాలుక పీక్కుపోయినట్టయింది.

ఎక్కడైనా చెరువుగాని కాసారంగాని కనిపిస్తాయేమోనని ప్రతాప్ వెదికాడు. చాలా సేపటికి అదే అడవిలో దట్టంగా ఉన్న చెట్లమధ్యగా ఒక పెద్ద చెరువు కనిపించింది. దాని నిండుగా నీరు ఉంది.

ప్రతాప్ గుఱ్ఱంమీదనించి దిగి తిన్నగా మెట్లుదిగి వెళ్ళి మంచినీళ్లు తాగాడు. దాహం తీరింతర్వాత ఓసారి తలెత్తి ముందుకు చూశాడు. అతని ఆశ్చర్యాని కంతులేదు.

అదొక పెద్ద చెరువు. ఆ చెరువుమధ్యగా ఒక భవనం. కాని దానిలో మనుషులెవరైనా ఉన్నట్టు అతనికి కనిపించలేదు. ఆ భవనంవంక చూస్తూ ప్రతాప్ కాసేపు అలాగే నిలబడిపోయాడు.

తర్వాత నెమ్మదిగా అతనిదృష్టి చెరువుకు నాలుగువైపులకీ మరలింది. చుట్టూ ఎత్తైనగట్లు. రెండుచోట్ల మాత్రం లోపలికి దిగడానికి మెట్లున్నాయి. రెండోవైపు మెట్లవగ్గర ఒక చిన్న పడవకూడా ఉంది. ప్రతాప్ నెమ్మదిగా ఆ చెరువు చుట్టూ తిరిగి రెండోవైపున ఉన్న మెట్లదగ్గరకి వెళ్లాడు.

## ౬

బాగా ప్రొద్దుపోయింది. చుట్టూ చీకటిగా ఉంది. కిరణ్మయి

యిత్యం తలపెట్టిం దెవరో ఆమె కర్థం కాకుండా ఉంది. తన కోసం ఇంతమంది ఇన్ని బాధలు పడుతున్నందుకు ఆమె కెంతో విచారంగా ఉంది.

ప్రతాప్‌ను వెదకడానికి జయంత్ మొదలైనవాళ్లు బయలు దేరారని ఆమె విన్నది. ఒకప్రక్క ధైర్యం, మరో ప్రక్క అధైర్యం, ఒకప్రక్క శాంతి, మరోప్రక్క అశాంతి, కిరణ్మ యికి ఏమీ తోచకుండా ఉంది. ఎంత ఆలోచించినా ఆమె ఒక నిర్ణయానికి రాలేకుండా ఉంది.

మూసి ఉన్నతలుపు నెట్టుకుని కుంతి గదిలోపలికి వచ్చింది. కిరణ్మయి విచారంగా కూర్చుని ఏదో ఆలోచించడంచూసి అక్కడే నిలబడి పోయింది.

కిరణ్మయి తలెత్తి చూసింది. ఆమె విచార వదనంలో తెచ్చి పెట్టుకున్న మందహాసం వెల్లి విరిసింది.

'ఏమిటి విచారంగా ఉన్నారు?' కుంతి అడిగింది.

'నీకు తెలియనిదేముంది. ఇక్కడ ఇలా ఎంతకాలం ఉం డాలో, నాకేం తోచడంలేదు. ప్రతాప్ గారిని డేరాలోంచి ఎవరో మోసగించి తీసుకు పోయారని విన్నాను. నాకోసం బయలుదేరి వచ్చిన ఆయన ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో- ఇక కాళి ఏమైందీ తెలియదు. లావణ్య ఎక్కడుందో- వాళ్ళెన్ని చిక్కుల్లో ఉన్నారో-ఎటు చూసినా నాకు అగమ్య గోచరంగా ఉంది. అయోమయంగా ఉంది,' కిరణ్మయి అన్నది.

కుంతి నవ్వింది. ఆ నవ్వులో ఏదో వ్యంగ్యభావం ప్రతి ధ్వనిస్తోంది.

'అవన్నీ మీరు ఆలోచించి మనస్సు చెడగొట్టుకోవడం అనవసరం. ఎవరి ప్రయత్నాలలో వాళ్లుంటారు. ఎవరి గొడ

వల్లో వాళ్లుంటారు. ఎవరి సంగతి వాళ్లు చూసుకుంటేచాలు. ముందు మీ విషయం మీ రాలోచించుకోండి.'

'ఏం ఆలోచించ మంటావు! ఇక్కడినించి తప్పించుకు పోవడానికి ఎన్నో రకాలుగా ఆలోచించాను. నువ్వూ, పార్వతి, నన్ను మరింత అయోమయ స్థితిలోకి తీసుకు పోతున్నారు.'

'అదేమిటలా అంటారు?' అన్నది కుంతి.

'ఔను మరి. మీరిద్దరూ ఏదో విషయంలో ఎప్పుడూ పగ సాధించుకోవడానికి పూనుకోవడం తప్ప అసలు సంగతులు నాకు చెప్పరు. నీ స్వర్ణగ్రంథం రహస్య మేమిటో తెలుసుకోవాలని నేను ఎంతో కుతూహలపడుతున్నాను,' అన్నది కిరణ్మయి దీనంగా.

'కిరణ్మయిగారూ, ఒక్క విషయం మీరాలోచించండి. ఇక్కడినించి మిమ్మల్ని విడిపించి నేనూ తప్పించుకు పోవాలని ఎంతగానో ప్రయత్నిస్తున్నాను. కాని ఈ పార్వతి అడ్డు తలుగుతోంది.'

'పార్వతి నిన్ను గురించికూడా అలాగే అంటోంది. ఎవరు నిజం చెబుతున్నారో తెలుసుకోవడం చాలా కష్టంగా ఉంది. అసలు మీ మీ వృత్తాంతాలు ఎంతడిగినా మీరు చెప్పడమే లేదు. అటువంటప్పుడు మీ ఇద్దరిలో నేను ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మనక్కరలేదో తెలియకుండా ఉంది.'

కుంతి ఒక్కక్షణం మౌనంగా ఆలోచించింది.

'మీరు నామీద ఎట్టి అనుమానం పెట్టుకోకండి. ఇక్కడినించి తప్పించుకుపోవడానికి ఒకే ఒక మార్గం ఉంది. ఆ మార్గం తెలుసుకోవడానికే నేను విశ్వ ప్రయత్నం చేస్తున్నాను.'

'ఏమిటా మార్గం?'

కుంతి కాసేపు మాట్లాడలేదు. చివరికి నెమ్మదిగా ఇలా అంది.

'ఇక్కడొక చిత్రగృహం ఉంది. మనం ఉండే ఈ భవనానికి ప్రక్కనే ఉంది. దానికి ఎప్పుడూ తాళంవేసి ఉంటుంది. అక్కడ యమభటులులాంటి ఇద్దరు భటులు విచ్చు కత్తులతో రాత్రింబవళ్లు పారా ఇస్తుంటారు.'

'ఆ ఇంటితో మనకేం పని?'

'ఆ ఇంట్లోకి ప్రవేశించి తిరిగి రాగలిగితే మన కష్టాలు తొలగిపోయినట్లే. ఈ విషయంలో మీరు సాయం చేస్తే నేను ఎంత పనయినా చేయగలను.'

కిరణ్మయి ఆలోచించింది. ఏమని జవాబు చెప్పాలో ఆమెకి తెలియకుండా ఉంది. ఒకవేళ కుంతి తనను మోసగించడానికి ప్రయత్నించడం లేదుగదా. విినా కిరణ్మయి ఏదో ఒకటి తేల్చుకోవాలనుకుంది. తనూ కొంత ధైర్యం చూపించాలి. మరీ పిరికిదానిలా కూర్చుంటే పని జరగదు.

'సరే. నేనేం చెయ్యాలో చెప్పు. ఇక్కడ ఇలా బ్రతకడంకంటే ధైర్యంగా చావడమే మేలు.' అన్నది కిరణ్మయి చివరికి.

కుంతి ఆశ్చర్యంగాను, ఆనందంగాను అంది.

'మీ ధైర్యానికి ఆనందిస్తున్నాను. మనం ఇప్పుడు చేయవలసిందొకటే పని. ఆ చిత్రగృహంలో ప్రవేశించాలి. లోపల చేయవలసిన పనంతా నేను చేస్తాను. బ్రతికి బయట పడ్డామంటే ఇక మనకెట్టి ఇబ్బందులూ లేవన్న మాటే.'

'ఆ ఇంటికి చాలా మంది కాపలా ఉన్నారే మోగా. లోపలికి ప్రవేశించడం ఎలా? అసలు మనకు సాధ్య పడుతుందా అని,' కిరణ్మయి అనుమానంగా అడిగింది.

'అదేదో నేను చూసుకుంటాను. లోపలికి ప్రవేశించడానికి మార్గాన్ని ఈ రాత్రే నేను తయారు చేస్తాను. రేపు రాత్రి మనిద్దరం దానిలోకి ప్రవేశించుదాం. తర్వాత ఏం జరుగుతుందో,' అన్నది కుంతి.

'సరే,' కిరణ్మయి తల ఊపింది.

కుంతి వెళ్ళబోతూ ఆగింది.

'ఈ సంగతి మీరు మరెవ్వరికీ చెప్పకండి. పొరపాటున కూడా ఎవరి దగ్గరా నోరు జారవద్దు. పార్వతి మీదగ్గర నుండి ఎన్నో రహస్యాలు లాగడానికి ప్రయత్నిస్తోంది. మీరు జాగ్రత్తగా ఉండండి.'

కిరణ్మయిని హెచ్చరించి కుంతి తలుపు దగ్గరగా వేసి వెళ్ళిపోయింది. ఒంటరిగా ఉన్న కిరణ్మయి మనస్సుని మళ్ళీ భయంఆవరించింది. ఆ భయాన్ని అణచుకోడానికి కిరణ్మయి ప్రయత్నించ సాగింది.

ఆలా అరగంట గడిచింది. కిరణ్మయి నిద్రరాక పోయినా పడుకుందామని లేచి నిలబడింది. ఇంతలో పార్వతి ఆ గదిలోకి ప్రవేశించింది. అకస్మాత్తుగా పార్వతిని అక్కడ చూసిన కిరణ్మయి ఆశ్చర్యపోయింది.

'కూర్చో.' అంటూ కిరణ్మయి మళ్ళీ నేలమీద కూర్చున్నది. పార్వతి కూడా ప్రక్కనే కూర్చుంది.

'కుంతి ఏదో అఘాయిత్యం చెయ్యబోతోందని నాకు అనుమానంగా ఉంది. అందుచేత మిమ్మల్నోసారి హెచ్చరించి పోదామని వచ్చాను,' పార్వతి అంది.

కిరణ్మయి పార్వతి ముఖంలోకి చూసింది.

'పార్వతీ, నాకో సంగతి చెప్పు. ఈ భవనం ప్రక్కనే ఉన్న చిత్రగృహం నీకు తెలుసా?'

పార్వతి ఆశ్చర్యంగా కిరణ్మయికేసి చూసింది.

'ఆ చిత్రగృహంతో మీకేం పని?'

'కుంతి నన్ను ఆ గృహంలోకి ప్రవేశిద్దాం రమ్మంటోంది. అక్కడికి వెళ్ళి తిరిగి వస్తే నేను ఇక్కడినించి ముక్తి పొందవచ్చునట.'

ఈ మాట వినగానే పార్వతి కళ్ళు ఎఱ్ఱబడ్డాయి. మొఖం వికృతంగా తయారైంది. నేననుకున్నంతా విందన్న మాట,' పార్వతి కంగారుగా అంది.

'ఏమిటి?' కిరణ్మయి భయంగా అడిగింది.

'ఆ ఇంట్లోకి ప్రవేశిస్తే, ప్రాణాలతో తిరిగిరావడమనేది కల్ల. అందుచేత కుంతి ఎలాగైనా మిమ్మల్ని ఆ గదిలో ప్రవేశ పెట్టి మిమ్మల్ని హతమార్చాలనుకుంటోంది.'

'కాని కుంతి కూడా నాతోపాటు లోపలికి వస్తానంటున్నది.'

'అలాగే అంటుంది. కాని దాని మాటలు నమ్మేదెలా?'

'ఏం—కుంతి లోపలికి అడుగుపెట్టండి నేనూ ప్రవేశించనుగా.'

'అలా అనుకోకండి. అందాకా తీసుకు వెళ్లి ంతర్వాత ఏదో మాయోపాయంతో మిమ్మల్ని లోపలికి అడుగు పెట్టించి తాను మాయమౌతుంది. అసలే అది మాయలాడి. దానిముందు మీ తెలివి తేటలు పనికిరావు.'

'ఇంతకీ ఆ ఇంట్లో ఏముందంటావ్?'

'నాకు తెలీదు. నేను చూస్తుండగా ఆ ఇంటి తాళం తీసి లోపలికి ఎవరూ ప్రవేశించ లేదు. అందులో అక్కడ చాలా కట్టు దిట్టంగా కాపలా ఏర్పాటు చేయబడింది.'

ఇంట్లో అడుగు పెట్టిన వాళ్ళు ప్రాణాలతో తేరని నీకెలా తెలుసు?'

గతి అందరికీ తెలుసు. ఆ ఇంటికి ఎప్పుడూ ఉంటుంది. ఎవరైనా రహస్యంగా ఆ ఇంట్లో గా తిరిగి రావడం కష్టం. ఆ ఇంట్లోకి ఎవరు వెళ్తే తెగిపోతాయని దాని దర్వాజా మీద వ్రాసి క చిత్ర గృహం,' అన్నది పార్వతి.

అనుమానంగా పార్వతికేసి చూసింది. ఏమీ నికి ఆమెకి తోచడంలేదసలు.

విషయంలో మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రాణాలకే అపాయం సంభవిస్తుంది,' అన్నది గి.

లోచిస్తున్నాను.' అన్నది కిరణ్మయి సాలోచనగా.

కిరణ్మయి కేసి చూసింది. కిరణ్మయి ఏదో ఆలో ఉన్నట్టుంది. ఇక కిరణ్మయితో మాట్లాడడం దని పార్వతి అక్కడి నించి బయటికి నడిచింది. పార్వతి వంక ఓ సారి చూసి గట్టిగా నిట్టూ ణ్మయి. తర్వాత ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ ండి పోయింది.

గా ఒకరోజు గడిచిపోయింది. క్రితం రాత్రంతా పోవడంవల్ల కిరణ్మయి పగలు నిద్రకులోంగి నిద్రలో ఎన్ని గంటలు గడచి పోయాయో యదు.

టి రాత్రి కిరణ్మయి కుంతికోసం ఎదురు చూడ తి స్నేహితురాలో, కాదో ఆమె తెలుసుకోలేక

పోయినా ఈ నరకంలో ఉండడం కంటే చావే మేలను కుంది. ఆ చిత్రగృహంలో ఉండే వింతలు చూడాలనికూడా ఆమెకు కుతూహలంగా ఉంది. అందుచేత కుంతితో పాటు చిత్రగృహంలో ప్రవేశించడానికే ఆమె నిర్ణయించుకుంది పార్వతి ఎంత హెచ్చరించినా ఆ మాటలు కిరణ్మయి చెవి కెక్కనే లేదు.

అర్ధరాత్రి కావస్తోంది. అన్నివైపులా నిశ్శబ్దం తాండవిస్తోంది. కిరణ్మయికూడా తన గదిలోని దీపం ఆర్పివేసి మౌనంగా మేలుకువగా పడుకుంది. దీపం ఉండడంవల్ల ఏమిటో సంగతి అని ఎవరైనా వచ్చి చూడవచ్చు. దాంతో తమ రహస్యం బయట పడవచ్చునని భయం.

కుంతి అడుగులో అడుగు వేసుకుంటూ గదిలోకి ప్రవేశించింది. దీపం ఆర్పి ఉండడంచేత కిరణ్మయి పడుకున్నదేమో అనుకున్నది.

కుంతి లోపలికి అడుగు పెట్టగానే కిరణ్మయి లేచికూర్చుంది

‘అంతా సిద్ధంచేశావా?’ కిరణ్మయి అడిగింది.

‘చేశాను. ఇక మనం బయలుదేరడమే ఆలస్యం.’

‘ముందు నాకు ఏం చెయ్యాలో స్పష్టంగా చెబితే తర్వాత కంగారు పడాల్సిన అవసరం ఉండదు.’

‘చిత్రగృహం పైభాగంలో కిటికీ అద్దం పగలగొట్టి లోపలికి దారిచేశాను. దానిగుండా మనం లోపలికి ప్రవేశించాలి. ఇంటి వెనక ప్రక్కనించి ఎవరూ చూడకుండా పై కప్పు మీదికి ఎక్కవచ్చు. లోపలికి ప్రవేశించడంవరకే ప్రస్తుతం మనకు కావలసింది. తర్వాతి పనులు నేను చూసుకుంటాను.’

‘దాంట్లోకి వెళ్ళి వచ్చినందువల్ల మనకు ప్రయోజనమేమి

'చెప్పాను గా. మనం బయటికి తప్పించుకుపోవడానికి అనేక రహస్యాలు తెలుస్తాయి. అనేక మార్గాలుకూడా తెలియవచ్చు.'

కిరణ్మయి సంతృప్తిగా లేచింది. భయాన్ని ఒక ప్రక్కకు తోక్కిపట్టి ధైర్యంగా ముందుకడుగేసింది. కుంతి ఆమె చేతికి ఒక చిన్నకత్తిని అందించింది.

'ప్రాణ రక్షణార్థం ఎందుకైనా అవసరం కావచ్చు. దీనిని మీ దగ్గర ఉంచుకోండి.'

కిరణ్మయి ఆ కత్తిని చేతిలోకి తీసుకుంది. ఇద్దరూమాట్లాడకుండా ఎవరికీ కనిపించకుండా ఆ చిత్రగృహాంకేసి నడిచారు. కుంతి కిరణ్మయిని ఆ ఇంటి వెనకప్రక్కకు తీసుకు వెళ్ళింది.

ముందు కుంతి ఆ ఇంటిమీదకు ఎక్కింది. ఆదేదారిన కిరణ్మయికూడా ఇంటిమీదికెక్క సాగింది. ఇటువంటి పనులు అలవాటులేని రాచకుమారి కిరణ్మయికి ఈ పని చాలా బాధాకరంగా ఉన్నా నిర్ణయించుకున్న తర్వాత చెయ్యక తప్పదు. చివరికిద్దరూ కుంతి అంతకుముందే తయారుచేసి ఉంచిన రంధ్రంగుండా ఆ ఇంటిలోపలికి ప్రవేశించారు.

## 7

తెల్లవారక మునుపే డేరాలలో కోలాహలం చెలరేగింది.

ప్రతాప్ డేరాలో పడిపోయిఉన్న భటుడిని చూడగానే అందరికీ అనుమానం వేసింది. ఆ భటుడు చనిపోయాడన్న సంగతి తెలియగానే ప్రతాప్‌కోసం వెదికారు.

ప్రతాప్ కనిపించకపోవడంతో గందరగోళం మరీ ఎక్కువై పోయింది. వెంటనే ఈ వార్త మహారాజుకు అంద

చేయబడింది. ఈ వార్తవిని మహారాజు నిలువునా కంపించి పోయాడు. కోపంతో కళ్ళు ఎర్రబడ్డాయి.

'రాయదుర్గాన్ని సర్వనాశనం చేసేస్తాను,' అంటూ ఆవేశంతో తన డేరాలోంచి బయటికి వచ్చాడు.

అప్పటికే ఈ వార్త నాలుగుదిక్కులా ప్రాకిపోయింది. జయంత్, తంత్రవహి, మంత్రవాది, విక్రమ్ మహారాజు అనుజ్ఞమీద ఆయనని కలుసుకోడానికి వచ్చారు.

'మరో ఆపద అనుకోకుండా తటస్థపడ్డది. ఇప్పుడు మనం సత్వర కర్తవ్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకే మిమ్మల్ని పిలిపించాను,' అన్నాడు మహారాజు.

'ఇది తప్పకుండా రాయదుర్గంవాళ్ళు చేసినపనే ఐ ఉంటుంది,' అన్నాడు జయంత్.

'అందులో సందేహమేమిటి?' మంత్రవాది అన్నాడు.

'వెంటనే ముట్టడిజరిపి కోటను సర్వనాశనం చేసేస్తే సరి,' అన్నాడు విక్రమ్.

తంత్రవహి నిదానంగా విక్రమ్‌వంక చూశాడు.

'విక్రమ్, ఇది ఆవేశానికి తగిన సమయంకాదు. ఇప్పటి వరకు మనం రాయదుర్గంమీద ముట్టడి జరపడానికి ఎదురు చూసినమాట నిజమే. కాని ఇప్పుడు పరిస్థితులువిషమించాయి.'

'ఐతే......' జయంత్ ఏదో అనబోయాడు. అతను పూర్తి చెయ్యకముందే మధ్యలోనే తంత్రవహి ఇలా

చేత మనం ఆలోచించి ముందుకు అడుగు వెయ్యాలి.'

'వాళ్ళ యువరాజు మనచేతుల్లో ఉన్నాడుగా,' మహా రాజు నెమ్మదిగా అన్నాడు. తంత్రవహి మాటలు వినేసరికి ఆయన ఆవేశం కొంతవరకు చల్లారి పోయింది. ఒకసారి ఆలోచించాడు. తంత్రవహి మాటలు నిజమైనవిగా ఆయనకు తోచాయి.

'వాళ్ళ యువరాజు మనచేతుల్లో ఉంటే మాత్రమే' అఘాయిత్యం చేయతలపెట్టిన వాళ్ళకు అదొక అడ్డా,' తంత్ర వహి నెమ్మదిగా అన్నాడు.

'ఐతే ఇప్పుడు మనమేం చెయ్యాలి? ఆలస్యంచేసి లాభం లేదు. వెంటనే కార్యరంగంలోకి దూకాలి. అటో ఇటో తేల్చుకోవాలి,' అన్నాడు మహారాజు.

'ఆ సంగతి నేను చూసుకుంటాను. మీరు మీ డేరాలో నిశ్చింతగా ఉండండి. ఎప్పటి విషయాలప్పుడు తెలియ చేస్తాను,' అన్నాడు తంత్రవహి.

మహారాజు ఏమీ మాట్లాడలేదు. తనడేరాలోకి వెళ్ళిపోయి విశ్రాంతిగా పడుకున్నాడు. మహారాజు వెళ్ళిపోగానే తంత్ర వహి మంత్రవాదికేసి చూశాడు.

'ప్రతాప్ ఎక్కడ బంధింపబడి ఉంది మనం తెలుసు కోవాలి. అప్పుడే మనం ముందుకు అడుగుపెట్టడానికి వీలౌ తుంది.'

'రాయదుర్గంలో విచిత్రమైన భవనాలున్నాయని వదంతి. అందులో ఎక్కడో ప్రతాప్ గారిని దాచి ఉండవచ్చు,' మంత్రవాది అన్నాడు.

'నువ్వు జయంత్ గారితో సహా రాయదుర్గంలో రహస్యం



• జయంత్ కేసి చూశాడు. 'మంత్రవాదితో
వానికి మీకు అభ్యంతరం లేదుగా.'

ంగా వెళ్తాను. అందుకేమీ అభ్యంతరంలేదు.
లోని వింతలూ, విశేషాలు చూడాలని నాకు
గా ఉంది. అందులోనూ మంత్రవాది వెంట
మరింత సర్దా,' అన్నాడు జయంత్.

వెంటనే బయలుదేరివెళ్ళి అపనిచూసుకోండి,'
న్నాడు. శత్రువుల చేతుల్లో చిక్కకుండా
జాగ్రత్తపడాలి.'

ాది దగ్గరున్నంతవరకు ఎట్టి ఆపదా ఎవరికీ సంభ
యంత్ అన్నాడు. మంత్రవాది జయంత్ కేసి
వ్వ నవ్వాడు. ఇద్దరూ లేచి తమ పనిమీద బయలు
న్నాహాలు చేసుకోడానికి వెళ్ళారు.

ంతా సిద్ధంగా ఉంచాలి. ఏ క్షణంలోనైనా
ాదకి మనం దండెత్తవలసి రావచ్చు. ఏరోజు
ందో మనకెలా తెలుస్తుంది.' అన్నాడు తంత్ర
తో.

సైన్యం ఏ క్షణానైనాసరే కోటమీదకి దూకడా
ఉంది. మహారాజుగారి అనుజ్ఞకోసం ఎదురు
అన్నాడు విక్రమ్.

లేచాడు. ఆలోచిస్తూ తనడేరా దగ్గరకి నడి
వకనే విక్రమ్ కూడా వెళ్ళాడు.

ంత జాగ్రత్తగా ఉండాలి. మన అజాగ్రత్త
ంత పని జరిగింది. ఇక ముందు ఇలా జరగ
చూసుకోవాలి. అందుకు తగిన కట్టుదిట్టం

చెయ్యి. డేరాల చుట్టూ కొందరు భటుల్ని రాత్రింబవళ్ళు కాపుంచు,' అన్నాడు తంత్రవహి.

విక్రమ్ 'సరే' నంటూ తన డేరా దగ్గరకు వెళ్ళిపోయాడు.

'నేపాళిని ఒక సారి రమ్మను,' తంత్రవహి డేరా ముందున్న భటుడికి ఆజ్ఞాపించాడు.

మరునిమిషంలో నేపాళి తంత్రవహి దగ్గరికి వచ్చాడు.

'నువ్వు మారు వేషంలో రాయదుర్గం నగరంలోకి ప్రవేశించాలి. అక్కడి సమాచారాలు ఎప్పటి కప్పుడు తెలుసుకుంటుండాలి. ప్రతాప్‌ను ఎక్కడ బంధించి ఉంచిందీ ఎవరిద్వారానైనా తెలుస్తుందేమో ప్రయత్నించాలి. మనం ఇలా ప్రయత్నం చేస్తున్న సంగతి ఎవరికీ తెలియకూడదు,' అన్నాడు తంత్రవహి నేపాళివంక చూస్తూ.

'సరే,' అంటూ నేపాళి తన పని మీద వెళ్ళిపోయాడు.

తంత్రవహి ఇంకా ఏదో ఆలోచిస్తూ మహారాజు డేరా వైపు నడిచాడు నెమ్మదిగా.

## 8

ప్రతాప్ చెరువుగట్టున మెట్లమీద ఆలోచిస్తూ కూర్చున్నాడు. మెట్లదిగువున ఉన్న పడవమీద అతని దృష్టి ఉంది. ఆ పడవమీద బయలుదేరి లోపలికి వెళ్తే ఆ భవనం దగ్గరకు వెళ్ళవచ్చు. కాని అలా చెయ్యడంవల్ల మంచే జరుగుతుందో, చెడే జరుగుతుందో, ఎవరు చెప్పగలరు? ఆలోచించకుండా తొందరపడి ఏ పనీ చెయ్యకూడదు. అలా చెయ్యడం [illegible] ఇన్ని సమస్యల్ని ఎదుర్కోవలసి

అక్కడే కూర్చుని ఆ భవనంలోనుంచి ఎవ
మా చూడాలని నిర్ణయించుకున్నాడు. ఒం
దేరి వెళ్లడానికి తన సైన్యం ఎటు ప్రక్క
లో ఉన్నదీ అతనికి తెలియదు. ఎవరినీ అడగ
ోవన వెళ్తే మరింత కష్టమవుతుంది. అందుచేత
లో ఎవరైనా కనిపిస్తే వాళ్ళని అడిగి తన
ర్గం తెలుసుకోవాలని అతని ఉద్దేశ్యం.
ర్చున్న మెట్లమీద చల్లగా ఉంది. చెరువుమీద
నిగాలి శరీరానికి హాయినిస్తోంది. ప్రతాప్
దంగా కూర్చుని చెరువుమధ్య ఉన్న భవనంకేసి
సాగాడు.

. తెల్లని కాంతులు ప్రపంచాన్ని ఆవరిం
ట్ల ఉన్న చెట్ల మధ్యనుంచి పక్షుల కలకలా
ది. చెరువులో నిండుగా ఉన్న నీరు ప్రశాం

ండి చూస్తున్నా ఆ భవనంలోనుంచి ఎవరూ
ంలేదు. పడవమీద ఎలాగైనా సరే మధ్య
రకు చేరుకోవాలను కున్నాడు ప్రతాప్.
ట్లు దిగి పడవను సమీపించాడు.
నుకనుంచి చప్పటు వినిపించాయి. ప్రతాప్
కూశాడు. మెట్లపైన ఒక అందమైన యువతి
దే యువతి తనను అపహరించి తీసుకుపో

'ఆమె నవ్వింది. అది మా ఇల్లే. ఎవరిదో కాదు.' అన్నది నెమ్మదిగా.

ప్రతాప్ మరింత ఆశ్చర్య పోయాడు. ఆమె ముఖం కేసి చూస్తూ ఇలా అన్నాడు.

'ఒకసారి మీ ఇంటిని చూడాలను కుంటున్నాను.'

'అభినందనాలు. కాని మా ఇంటిని చూడడానికి ఇది తగిన సమయం కాదు. తగిన సమయం వచ్చినపుడు నేనే చూపిస్తాను,' అన్నది యువతి.

ప్రతాప్ పట్టుదలగా ఒకడుగు ముందుకు వేశాడు.

'నువ్వు చూపించకపోతే నే నాభవనంలోకే ప్రవేశించలేనా,' అంటూ పడవకేసి చూశాడు.

'సరే. మీరంత పంతం పడితే నేనేం చెయ్యగలను. చూపిస్తానురండి,' అంటూ ఆయువతి పడవదగ్గరకి నడిచింది. ప్రతాప్ ఆమె వెనకే వెళ్ళాడు.

ఆ యువతి పడవతాడు విప్పింది. ఇద్దరూ పడవమీద కూర్చున్నారు. పడవను అటూ ఇటూ నడిపిస్తూ వంకరలు తిప్పుతూ ఇంటివైపు తీసుకు వెళ్ళింది ఆ యువతి.

ప్రతాప్ అనుమానంగా అడిగాడు. 'పడవ నడపడానికి ఇన్ని వంకరలు తిప్పాలా?'

ఆ యువతి ఎగతాళిగా నవ్వింది.' తిన్నగా నడిపిస్తే మనం

ఇంటి మెట్లదగ్గరకు చేరగానే ఇద్దరూ పడవ దిగారు. ఆ యువతి పడవను కట్టేసి ఇంటిలోపలికి దారితీసింది. ప్రతాప్ ఆమెతోపాటు వెళ్ళాడు.

అది అంతపెద్ద ఇల్లూ కాదు, విశాలమైనదీ కాదు. ఐతే చూడడానికి ఎంతో అందంగా ముచ్చటగా ఉంది. అలంకరణ, నిర్మాణం అసామాన్యంగా ఉన్నాయి. అంతగా ఆ ఇంటిని అలంకరించడానికి ఎంతో డబ్బు కావలసి ఉంటుంది. దీనినిబట్టిచూస్తే ఈమె ధనవంతురాలని తెలుస్తోంది.

ఆ భవనంలో వరుసగా కుడిఎడమప్రక్కల రెండు రెండు గదులున్నాయి. ఆ వెనుక ఏవో కొట్లు. మధ్యగా నడవ. గోడలు బలమైన రాతి బండలతో కట్టబడ్డాయి. అడుగు భాగంలో ఆ రాళ్ళమీద చక్కని చిత్రాలుకూడా చెక్కబడ్డాయి.

ఆ యువతి ప్రతాప్‌ను ఒక గదిలోకి తీసుకు వెళ్ళింది. అక్కడ ఉన్న ఒక ఆసనంమీద ప్రతాప్ కూర్చున్నాడు. ఆమె అతనికి ఎదురుగా కూర్చుంది. అతనిదృష్టి గది నాలుగు వైపులా ప్రసరించింది.

గది గోడలకి అందమైన చిత్రపటాలు వేలాడుతున్నాయి. ప్రకృతి సౌందర్యాన్ని చిత్రించే ఆ పటాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. తను కూర్చున్న ఆసనంమీద చెక్కబడిన రెండు సింహాలు ఎంతో ప్రతిభావంతంగా చేయబడ్డాయి. ఆగదిలో ఒక మూలగా ఉన్న శివపార్వతుల శిల్ప ప్రతిమ శోభావంతంగా ఉంది. వీటినన్నిటినీచూస్తుంటే అదొక రాజభవనంలా అనిపించింది ప్రతాప్‌కు. ఎదురుగా నిల బడిన ఆ యువతి రాజకన్యలా కనిపించింది. ఆ భవన సౌంద ర్యమేకాక అసమానమైన ఆమె అందంకూడా అతనిని ముగ్ధుణ్ని చేసింది.

ఆ యువతి వంక చూస్తూ ప్రతాప్ చిరునవ్వు నవ్వాడు. ఆమె కూడా ఎదురు నవ్వింది.

'అడవిలో నుంచి చీకట్లో బయలుదేరి మీరీ చెరువు దగ్గరకు ఎలా వచ్చారో ఆశ్చర్యంగా ఉంది, వచ్చినవారు ఊరుకోక ఈ భవనంలో అడుగుపెట్టడం—'

ఆమె మాటలకు అడ్డు తగిలి ప్రతాప్ మధ్యలోనే అన్నాడు.

'ఈ ఇంట్లోకి నువ్వే తీసుకు వచ్చావుగా. ఇందులో నేను చేసిందేమీ లేదు.'

'వద్దన్నా ఇల్లు చూడాలని పంతం పట్టారు కాబట్టి తీసుకు వచ్చాను. సమయానికి నేను రాకపోతే మీరా పడవ మీద బయలుదేరి అపాయంలో చిక్కుకునేవారు. ఆ చెరువులో ఉన్న వలలో చిక్కుకుంటే బయటపడటం దుర్లభం,' అన్నది యువతి.

ప్రతాప్ తన ఆసనంలో నెమ్మదిగా కదిలాడు.

'ఇంతకీ నువ్వెవరవో తెలుసుకోవాలని ఉంది. నీ పేరు చరిత్ర చెబితే నన్ను కాపాడిన సహాయకురాలిని తల్చుకుంటూ ఉంటాను.'

'నా పేరు తెలుసుకోడానికి మీరు ప్రయత్నించకండి. అందువల్ల మీకు ప్రయోజనమేం లేదు. మీరు మళ్లీ ఇటు రావలసిన అవసరం కూడా ఉండదు. అవసరం వస్తే నేనే మిమ్మల్ని కలుసుకుంటాను,' అన్నది యువతి.

స్త్రం ఎక్కడ ఉందో నా కేలా తెలుసు.
ాద ఎక్కడికో వెళ్తుంటే మిమ్మల్ని అపహ
ిస్తున్న ఆ మనిషి కనిపించాడు. అతన్ని అనుస
ారించాను, తర్వాతి విషయాలుమీ కే తెలుసు.'

రాశ గా మొఖం పెట్టాడు. ఇప్పుడేం చెయ్యాలో
'కుంటా ఉంది. తన సైన్యం ఎటు ప్రక్కన
ుదు. ఈమె కూడా తెలియదంటున్నది.
ాజా, మంత్రి ఎంత కంగారు పడుతున్నారో
్కడెక్కడ వెదకిస్తున్నారో, ఎన్ని ఇబ్బందులు
ప్రతాప్ ఆలోచనలో మునిగిపోయాడు.

ప్రతాప్‌కు ఆ ఇంట్లో ఆయువతి తప్ప
ిపించలేదు. అతని ఆలోచనల కంతరాయం
ారణ వేషంలో ఉన్న మరో యువతి అగదిలో

లి?' అటు వైపు తిరిగి గంభీరంగాఅడిగిందిమె
ారో నిలబడి ఉన్నారు. పడవమీద తీసుకు
ంది.' అన్నదా రెండో యువతి.
ాప్ కేసి చూసింది. ప్రతాప్ మౌనంగా ఏదో
ెలుపు గగ్గర నిలబడిన రెండో యువతి కేసి

అక్కడినించి వెళ్లిపోవాలి. తమడేరా ఎటువైపు ఉన్నాయో తెలుసుకోవాలి. సాయంకాలంలోపుగా గమ్యస్థానం చేరుకోవాలి.

అకస్మాత్తుగా ప్రతాప్ దృష్టి గదిలో ఓమూలగాపడి ఉన్న కాగితంమీద పడింది. ఒక్కక్షణం నిదానించి ఆకాగితంకేసి చూశాడు. దానిలో కిరణ్మయి అని రాసి ఉన్న అక్షరాల మీద అతని దృష్టి పడింది. అదొక ఉత్తరం ఐ ఉండవచ్చు. దానిలో కిరణ్మయి పేరు రాసి ఉంది. అది ఎవరు ఎవరికి వ్రాశారు? ఇక్కడ కిరణ్మయితో పరిచయం ఉన్న వాళ్ళెవరున్నారో!

ఆ ఉత్తరం తీసి చదవాలనిపించింది ప్రతాప్‌కు. ఇతరుల ఉత్తరాలు చదవడం మంచిది కాదని అనిపించినా కిరణ్మయికి సంబంధించిన ఆ ఉత్తరాన్ని అతను చదవకుండా ఉండలేకపోయాడు.

నెమ్మదిగా మూల ఉన్న ఆ ఉత్తరాన్ని చేతిలోకి తీసుకున్నాడు. నలిగిపోయి ఉన్న ఆకాగితం మీదకి అతనిదృష్టి వెళ్ళింది.

ఇంతలో బయట అడుగుల చప్పుడు వినిపించింది. ప్రతాప్ ఆ ఉత్తరాన్ని మడిచి దాచి తన ఆసనంమీద వచ్చి కూర్చున్నాడు.

ఆ యువతి నవ్వుతూ గదిలో ప్రవేశించింది.

'స్నేహితురాలొకామె వస్తే లోపలికి తీసుకురావడానికి వెళ్లాను. ఆలస్యమైంది,' అన్నది.

'ఆమె వెళ్ళిపోయిందా,' అని అడిగాడు ప్రతాప్.

'వెళ్ళలేదు. మరో గదిలో కూర్చుంది. కొంచెం మాట్లాడ

'ఐతే ఇక నేను వెళ్తాను. నాకిక్కడేం పని లేదుగా,' అన్నాడు ప్రతాప్ నవ్వుతూ.

'ఉండండి. ఒక్క నిమిషంలో ఫలహారం తీసుకు వస్తాను. మహారాజకుమారులు వస్తే ఊరికే పంపడం మంచిది కాదు,' అంటూ ఆ యువతి తిరిగి గదిలోంచి బయటికి వెళ్లిపోయింది.

ప్రతాప్ కాగితాన్ని బయటికి తీసి గబగబా చదివాడు.

'ఇక్కడ అన్ని పనులూ సక్రమంగానే జరుగుతున్నాయి. కుంతి, పార్వతి మధ్య పెద్ద విరోధం ఏర్పడింది. వాళ్ళిద్దరూ ఒకరినొకరు బాధించుకోడానికి ప్రయత్నిస్తున్నారు. కిరణ్మయి వాళ్ళిద్దరి మధ్య నలిగిపోతోంది. బాగా మోసపోతోందికూడా. అతనుకూడా ఇక్కడే ఉన్నాడు. ఇప్పటి విశేషాలేం జరగ లేదు. కుంతి కిరణ్మయితో చిత్ర గృహంలో ప్రవేశించ బోతోంది. మిగిలిన వివరాలు రెండు మూడురోజుల్లో తెలియచేస్తాను.'

ప్రతాప్ ఆ కాగితాన్ని తిరిగితీసుకుపోయి యథాస్థానంలో పడేశాడు. మళ్ళీ తిరిగి వచ్చి తన స్థానంలో కూర్చున్నాడు. కాని అతనిమనస్సులో అనేక సమస్యలు చెలరేగుతున్నాయి. ముఖ్యంగా ఈ యువతి ఎవరో, తనకు మిత్రువో, శత్రువో, తెలియకుండా ఉంది.

కిరణ్మయి మీదకి అతని మనస్సుమరలగానే హృదయాన్ని బాధ ఆవరించింది. పాపం అమాయకురాలు ఎన్ని బాధలనుభ

ఇటు సరిగా అర్థంకాని ఆ ఉత్తరంలోని విషయాలు, అటు ఏం చెయ్యాలా అన్న సమస్య ప్రతాప్ మనస్సును పీడించ సాగాయి. ఆలోచిస్తూ అలాగే కూర్చున్నాడు.

ఇంతలో ఫలహారం తీసుకుని ఆ యువతి గదిలోకి వచ్చింది. స్వయంగా ఆమే ఫలహారం తేవడం చూసి ప్రతాప్ ఆశ్చర్య పోయాడు. దాసీలులేరా! లేక కావాలని తనే తెస్తున్నదా! ఇందులో ఏమైనా విశేషముందేమో!

చినా ప్రతాప్ మనస్సు ఇంకా అంత కంటే ఎక్కువ ఆలోచించ లేకపోయింది. తనకు అపాయం తలపెట్టేదైతే ఈ యువతి తనను రెండు అపాయాలనుండి ఎందుకు రక్షిస్తుంది, అనుకున్నాడు ప్రతాప్.

ఆకలిగా ఉంది కూడా. ఫలహారం స్వీకరించి ఆమె ఇచ్చిన మంచి నీళ్లు త్రాగేశాడు. ఏదో క్రొత్తబలం అతనిలో ప్రవేశించింది. 'ఇక వెళ్తా,' అంటూ బయటికి అడుగు పెట్టాడు గదిలోంచి.

గది బయట తనకు ఎదురు పడిన ఒక వ్యక్తిని చూడగానే ఆశ్చర్యంగా అక్కడే నిలబడి పోయాడు.

## 9

నగరానికి, రాయదుర్గం కోటకు ఎట్టి సంబంధమూ లేదు మహారాజు, రాజకుమారునితో తదితర ముఖ్యులతోను.
[illegible]

ఎత్తైన ప్రహారీ గోడ మధ్య విశాలమైన ప్రదేశంలో కోట కాక అనేక భవనాలున్నాయి. ఆ భవనాలు బలమైన కొండ రాళ్లతో నిర్మించబడ్డాయి. అందులో ఒకప్రక్క రాజపరివారం ఉంటుంది. మరోప్రక్కగా ఉన్న భవనాలలో కొందరు ఖైదీలు ఉన్నారు. వాటికి ప్రక్కగా ఉన్న ఇళ్ళలో కిరణ్మయి కుంతి పార్వతి మొదలైనవాళ్లున్నారు. ఒక ప్రక్క వాళ్ళు మరోప్రక్కకు పోకుండా గట్టి బందోబస్తు చేయబడింది. అన్నిప్రక్కలా భటులు కాపలా కాస్తుంటారు.

నాలుగోప్రక్కగా ఒకే ఒక ఇల్లు ఉంది. అదే చిత్ర గృహం. దానికి ఎప్పుడూ తాళంవేసిఉంటుంది. ఇద్దరు భటులు విచ్చుకత్తులతో నిత్యం కాపలా కాస్తుంటారు. ఆ ఇంట్లో ఏం ఉందో, విశేషమేమిటో ఎవరికీ తెలియదు. దానిప్రాంతాలకు వెళ్ళడానికి కూడా అందరూ భయపడతారు. ఆ గృహంలోంచి ఎక్కడికైనా రహస్యమార్గాలున్నాయేమోనని కొందరి అనుమానం. ఏది ఏమైనా దాని రహస్యాలు ఎవరికీ తెలియవు.

వీటన్నిటి మధ్యగా బలమైన కోట ఉంది. దానిలో ప్రవేశించడానికి ముఖద్వారం తప్ప ఎటువైపు నించీ దారులు కనిపించవు. నల్ల రాళ్ళతోను, చలువరాళ్ళతోను నిర్మించ బడిన ఆ కోట అంతంతమాత్రంగా శత్రువులచేత చిక్కటం దురూహ్యం. ఆ కోటచుట్టూ కందకం త్రవ్వబడి ఉంది. దాని నిండా నీళ్ళు. శత్రువులు కోటను సులభంగా ఆక్రమించుకోడానికి వీలులేని ఏర్పాట్లన్నీ చేయబడ్డాయి. రాయదుర్గం కోట దేశంలోని బలమైన కోటలలో ఒకటని ప్రసిద్ధిచెందింది. అక్కడేవో వింతలూ, విచిత్రాలూ జరుగుతాయని అందరి అనుమానం. కాని అవేమిటో సరిగ్గా ఎవరూ

రాయదుర్గం మహారాజుకు శత్రుభయం లేదు. తన దుర్గాన్ని ఎవరూ జయించలేరని ఆయన ధీమా. ఆయన స్వయంగా పరాక్రమవంతుడు. రాజకుమారుడు కిశోర్ కూడా బలవంతుడే. వాళ్ళ చేతికింద పెద్ద సైన్యం ఉంది. యుద్ధ విద్యలో ఆరితేరిన సైన్యాధిపతులు, తంత్రాలకు, కుయుక్తులకు పేరుగాంచిన గూఢచారులు, చక్కని సలహాలనిచ్చి రాజ్యాన్ని సక్రమపద్ధతిలో నడిపించగల మంత్రులు వాళ్ళదగ్గర ఉన్నారు.

మహారాజు స్వయంగా నగరంలోకి వెళ్ళి ప్రజలకు అవసరమైన విషయాలు పరిశీలించి వస్తుంటాడు. ప్రజలకు అనుకూలంగా పరిపాలన కొనసాగించడంలో ఆయన నేర్పరి. నగరంలోని వాళ్లు కోటలోపలికి ప్రవేశించడానికి వీలు లేకపోయినా రాజవర్గంలోని వాళ్ళు నగరంలో తిరగడానికి అన్ని వసతులూ సమకూర్చబడ్డాయి.

కిరణ్మయిని గురించి రాయదుర్గం మహరాజు విన్నాడు. అంతకంటే అందమైన రాజకన్య మరొకతె లేదని ఆయనకు గూఢచారులద్వారా తెలిసింది. ఆమెను ఎలాగైనా బంధించి తీసుకువచ్చి తనకు కోడలుగా చేసుకోవాలని ఆయన ఆశించాడు.

కిరణ్మయి ప్రతాప్‌ను ప్రేమిస్తున్నదన్న విషయం కూడా ఆయనకు తెలుసు. తాను కిరణ్మయిని తీసుకువస్తే నరేంద్ర మహారాజు తనమీదకు దండెత్తిరావడానికి అవ

కిరణ్మయి రాయదుర్గంలోకి తీసుకురాబడింది. తర్వాత కొద్దిరోజులలోనే రాజకుమారుడు మాయమయ్యాడు. ఇది నరేంద్ర మహారాజా గూఢచారులు చేసిన పనే అయుంటుందని ఆయన గుర్తించాడు. అయినా నరేంద్ర మహారాజుతో ఒకసారి యుద్ధం చేసి తమ తమ బలాలను తేల్చుకోవాలనుకున్నాడు. అందుకే యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశాడు. సంగ్రామానికి సర్వ సన్నాహాలూ చేసుకున్నాడు కూడా. అంతటితో ఆయన ఊరుకోలేదు. తన కుమారుడు వాళ్ళదగ్గర బందీగా ఉన్నాడు. అందుచేత ప్రతాప్‌ను తనకు బందీగా తేవడానికి తన రాజ్యంలో పేరుపొందిన ఒక గూఢచారిని పంపాడు. కాని అతని ప్రయత్నం నెరవేరలేదు.

ప్రతాప్ కోసం వెదకడానికి బయలుదేరిన మంత్రవాది, జయంత్‌లు మారువేషాలలో తమ డేరాలలోంచి బయలుదేరారు. రెండు గుర్రాలు శరవేగంతో రాయదుర్గం కేసి పరుగు తీశాయి. దట్టంగా ఉన్న ఆ కీకారణ్యాన్ని దాటుకుంటూ కోటను సమీపించాయి.

గూఢచారులకు, రహస్యకృత్యాలను నెరవేర్చేవారికి రాత్రిపూటే పని. అందులోను ఆరోజు చీకటి రాత్రి. దానికితోడు ఆకాశంనిండా దట్టంగా మబ్బులు పట్టాయి. వర్షం ఎప్పుడు కురుస్తుందా అనిపిస్తోంది మబ్బుల్ని చూస్తే. ఆ చీకటిలో రెండు గుర్రాలమీద కోటదగ్గరకు వెళ్ళిన జయంత్, మంత్రవాది గుర్రాలను దిగారు. గుర్రాలను ... కోట ప్రక్కగా కొంత

జయంత్‌ను సన్నగా ఉన్న మరో మార్గం వెంట తీసుకుపోయాడు. అలా వాళ్ళిద్దరూ చాలా సేపు నడవవలసి వచ్చింది. చివరికిద్దరూ కోటకు ఉత్తరంప్రక్క ఉన్న ప్రహరీగోడ దగ్గరకు వెళ్ళారు. అక్కడ కాసేపు నిలబడి అటూ ఇటూ చూశారిద్దరూ.

కోటలోపలికి ప్రవేశించి ప్రతాప్ జాడ కనుక్కురమ్మని తంత్రవహి చెప్పింతర్వాత ఆ రాత్రే మంత్రవాది ఒంటరిగా బయలుదేరివెళ్ళి కోటలోపలికి ప్రవేశించడానికి మార్గంకోసం ప్రయత్నించాడు ఆ ప్రయత్నం నెరవేరగానే వెంటనే వెనక్కి తిరిగి వచ్చాడు. మరునాటి రాత్రి జయంత్‌ను కూడా వెంటతీసుకు బయలుదేరాడు.

ఆ ఇద్దరూ నిలబడినచోట మంత్రవాది దేనికోసమో వెదకసాగాడు. ఆ ప్రదేశం చాలా భయంకరంగా ఉంది. అది నగరానికి కూడా పూర్తిగా ఉత్తరదిశ కావడంచేత దానిని స్మశానంగా అందరూ ఉపయోగిస్తున్నారు. అక్కడ పుర్రెలు ఎముకలు అనేకం పడిఉన్నాయి. వరుసగా అనేక గోరీలు కూడా నిర్మించబడి ఉన్నాయి.

ప్రహరీగోడ ప్రక్కగా మొత్తం తొమ్మిది గోరీలు ఒకే వరుసలో ఒకే మాదిరిగా నిర్మింపబడి ఉన్నాయి. ఆ గోరీల దగ్గర మంత్రవాది చీకట్లో దేనికోసమో వెదుకుతున్నాడు.

ఇంతలో ఎక్కడినించో గుఱ్ఱపుడెక్కల చప్పుడు వాళ్ళకు వినిపించింది. మంత్రవాది కంగారుగా అక్కడినించి [illegible]

బిగబట్టి ఆ కటిక చీకటిలో అటూ ఇటూ చూడసాగారు.

మండుతున్న కొవ్వొత్తిని చేతబట్టుకుని ఒక వ్యక్తి స్మశానంగుండా ఆ గోరీలవైపు వస్తున్నాడు. కొవ్వొత్తి ఆ వ్యక్తికి దారి చూపడానికే ఉపయోగిస్తున్నది కాని దాని కాంతిలో అతని ముఖంమాత్రం స్పష్టంగా కనిపించడం లేదు. ధరించిన దుస్తులు మాత్రం కనిపిస్తున్నాయి. వాటినిబట్టి ఆ వ్యక్తి పురుషుడేనని మంత్రవాది గ్రహించాడు.

ఆ వ్యక్తి తిన్నగా ఆ గోరీలలో మధ్యగా ఉన్న గోరీ దగ్గరకు వెళ్లాడు. దానికి ఒక ప్రక్కగా ఉన్న నల్లరాతిని తన బలమంతా ఉపయోగించి కదిలించాడు. అది కొంచెం కదిలింది. దానిని మరింత ప్రక్కకు నెట్టి అతను లోపలికి అడుగు పెట్టాడు.

తర్వాత కాసేపటికి మామూలుప్రకారం ఆ రాయి మూసుకుపోయింది. ఆ వ్యక్తి ఏమైందీ తెలియదు. మళ్ళీ నల్లిశబ్దం నిశ్శబ్దం ఆవరించింది. మంత్రవాది, జయంత్ గోరీ వెనకనించి ఇవతలికి వచ్చి ఒకసారి నాలుగువైపులా చూశారు.

'అదే మనం లోపలికి వెళ్ళవలసిన దారి. దానికోసమే నేను వెదికాను. ఇప్పుడు నాకు స్పష్టంగా తెలిసింది,' అన్నాడు మంత్రవాది.

'ఇప్పుడు లోపలికి వెళ్ళింది ఎవరో?' జయంత్ అడిగాడు.

'ముఖం కనిపించలేదుగా.'

'ఈదారి ఎక్కడికి వెళ్తుంది?'

'కోటకు ఉత్తరం దిశగా ఉన్న చిత్రగృహంలోకో దాని ప్రక్కకో వస్తుంది.'

'మరి ఇప్పు డెవరో లోపలికి వెళ్ళారుగదా: మనం వెంటనే వెళ్ళడం మంచిదేనా?' జయంత్ అనుమానంగా

'కాసేపాగుదాం. ఒక పావుగంటలో అతను లోపలి నించి బయటికి రాకపోతే మనంకూడా లోపలికి వెళ్దాం,' అన్నాడు మంత్రవాది.

'పోనీ అతనొక్కడు. మనం ఇద్దరం ఉన్నాంగా. మనల్నేం చెయ్యగలడు. వెళ్దాం,' జయంత్ ధీమాగా అన్నాడు.

'ఎందుకైనా మంచిది. కాసేపు చూసే వెళ్దాం. ఇప్పుడు తొందరేమీ లేదుగా,' అంటూ మంత్రవాది జయంత్‌ను ఆపాడు.

పావుగంట గడిచింది. ఎవరూ ఆ గోరీలోంచి బయటికి రాలేదు. మంత్రవాది, జయంత్ నెమ్మదిగా ఆ గోరీ దగ్గరకు నడిచారు. మంత్రవాది బలమంతా ఉపయోగించి రాతిని ప్రక్కకు నెట్టాడు. ఇద్దరూ లోపలికి అడుగులు వేశారు. మంత్రవాది వెనకనించి మళ్ళీ ఆ రాతిని యథాప్రకారం మూసివేశాడు.

గాఢాంధకారం. కళ్ళు పొడుచుకున్నా ఏమీ కనిపించడం లేదు. మంత్రవాది తన జేబులోంచి చిన్నపెట్టెను బయటికి తీశాడు. అందులోంచి కొవ్వొత్తి తీసి వెలిగించాడు. ఆ వెలుగులో వాళ్ళకు సొరంగం మాత్రం స్పష్టంగా కనపడింది. వరుసగా మెట్లున్నాయి. అవి క్రమంగా క్రిందికి దిగిపోతున్నాయి.

మంత్రవాది ముందు, తర్వాత జయంత్ మెట్లమీదుగా [illegible]

కైనా మంచిదని తన కొవ్వొత్తిని ఆర్పివేశాడు. దానిని తిరిగి పెట్టెలో పెట్టిదాచేశాడు.

ఆ గదికి ఒక ప్రక్కగా తలుపు ఉంది. రెండో ప్రక్క రెక్కలులేని కిటికీ ఉంది. ఇద్దరూ ఆ గదిని పరీక్షిస్తూ కాసేపు అక్కడ నిలబడ్డారు.

ఇంతలో ఎక్కడినించో పెద్దపెద్ద కేకలు అకస్మాత్తుగా వినిపించాయి. ఆ అరపులేమిటో వీళ్ళకు స్పష్టంగా వినిపించలేదు. కాని కిటికీగుండా ఏదో కాంతి గదినంతటినీ ఆక్రమించింది.

ఆ వ్యక్తులు ఈ గదిలోకి వస్తారేమోనని జయంత్ మంత్రవాది భయపడ్డారు. మంత్రవాది తెరచిఉన్న తలుపులికి ఇవతలివైపున గడియ వేశాడు నిశ్శబ్దంగా. గదిలో ఇంకా వెల్తురు పడుతూనే ఉంది. ఐతే అవతలివైపున అరపులు మాత్రం ఆగిపోయాయి.

క్రమంగా కొంతసేపటికి ఆ గదిలోంచి వెల్తురు కూడా అంతరించింది. మంత్రవాది, జయంత్ ఆ గది తలుపులు తీసుకుని అవతలివైపుకు వెళ్ళారు. అదొక పెద్ద హాలులా ఉంది. మధ్యగా రెండు పెద్ద పెద్ద స్తంభాలున్నాయి. అందులో ఒక స్తంభానికి ఒక వ్యక్తి కట్టివేయబడి ఉన్నాడు. ఒంటి నిండా గాయాలే. కత్తితో ఎవరో పొడిచినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. తల ఒకప్రక్కకు ఒరిగిపోయిఉంది. బారుగా పెరిగిన గిరజాల జుట్టు ముందుకు పడి మొఖాన్ని కప్పివేసింది. ఆ వ్యక్తి చనిపోయాడో లేక స్పృహ తప్పి ఉన్నాడో తెలియడంలేదు. మంత్రవాది అతనిదగ్గరకు వెళ్ళి మొఖంమీద జుట్టు తొలగించి చూశాడు. కాని అతనెవరో మంత్రవాదికి తెలియదు.

'మనం చూస్తూండగా ఇక్కడకు వచ్చినవ్యక్తి ఐఉండ వచ్చు,' అన్నాడు జయంత్.

'ఏమో,' అంటూ మంత్రవాది అతని ముక్కుదగ్గర చెయ్యిపెట్టి చూశాడు.

'ఇంకా ఊపిరాడుతూనే ఉంది. స్పృహ తప్పిపోయింది. అంతే,' అన్నా డతను.

'కట్లు ఊడదీసి క్రిందపడుకోబెడదాం,' అన్నాడు జయంత్ జాలిగా.

మంత్రవాది జయంత్‌ను వారిస్తూ నెమ్మదిగా అన్నాడు.

'ఇది మనమిప్పుడు చెయ్యాల్సిన పనికాదు. మనమా పని చేస్తే ఎవరైనా ఇక్కడకువచ్చి చూసినప్పుడు మన రహస్యం బయట పడుతుంది. ఎవరో ఇక్కడికి వచ్చి వెళ్లినట్టు వాళ్లు గ్రహిస్తారు. ఈ ఇంటికి చుట్టూ కాపలా పెట్టేస్తారు. మనం వాళ్ళ చేతుల్లో చిక్కక తప్పదు. మన ప్రాణాలకే అపాయం. ముందు మనం ప్రతాప్‌గారి జాడ తెలుసుకో వాలి. ఆ తర్వాత ఇటువంటి పనులు చెయ్యడం.'

'ఔను,' అంటూ జయంత్ మంత్రవాది చెప్పినదానికి అంగీకరించాడు. 'ఐతే పద, తర్వాతి గదిలోకి వెళ్దాం,' అన్నాడు నెమ్మదిగా.

మంత్రవాది ఎదురుగా ఉన్న కిటికీలోంచి అవతలివైపుకు చూశాడు. అతని ఆశ్చర్యాని కంతులేదు. ఒక్కడుగు వెనక్కి వేసి జయంత్ వంక విచిత్రంగా చూశాడు. ఆతురతకొద్దీ జయంత్ కూడా కిటికీదగ్గరకు వెళ్ళి అవతలివైపుకు చూశాడు. ఆశ్చర్యంగా వెనక్కి తిరిగాడు.

ఆ గదిలో చిన్నదీపం మిణుకు మిణుకుమంటూ వెలుగుతోంది. గదిమధ్యగా ఇద్దరు యువతులు బంధింపబడి

ఉన్నారు. ఇద్దరికీ స్పృహ ఉన్నట్టులేదు. అందులో ఒకామె కిరణ్మయి. రెండవ యువతి ఎవరో జయంత్‌కు గాని, మంత్రవాదికి గాని తెలియదు. వాళ్ళిద్దరూ ఆమెను అంతకుముందెన్నడూ చూసిఉండలేదు.

'ఆ రెండో యువతి ఎవరో తెలుసా?' జయంత్ మంత్రవాదిని అడిగాడు.

'నాకు తెలియదు. నేనెన్నడూ చూడలేదు,' అన్నాడు మంత్రవాది.

'ఇద్దరూ ఇక్కడ చిక్కుపడిపోయారు. వాళ్ళను మనం విడిపించడం మంచిదనుకుంటాను,' అన్నాడు జయంత్ మంత్రవాది మొఖంకేసి చూస్తూ.

'అలాగే చేద్దాం. ముందు మనం వచ్చినపని మర్చిపోకూడదు. ప్రతాప్‌ను కూడా ఇక్కడే ఎక్కడో వాళ్ళు దాచి ఉండాలి. అయన ఎక్కడున్నారో తెలుసుకుంటే తర్వాత మన ఇష్టం వచ్చిన నాటకం మనం ఆడవచ్చు.' అన్నాడు మంత్రవాది ఆలోచనగా.

'ఈ భవనం చూడడానికి చాలా విచిత్రంగా ఉంది. ఇందులో ఎవరూ నివసిస్తున్నట్టు కనిపించదు,' జయంత్ అన్నాడు.

'ఇది చిత్రగృహం. దీనిని గురించి ఇదివరకు చాలాసార్లు వినిఉన్నాను కాని ఇంతకుముందెన్నడూ దీనిని చూడలేదు ఈ గృహంలోకి సామాన్యులు ప్రవేశించడానికి అవకాశం ఏమాత్రంలేదు. ఇందులో ఎవరూ నివసించరు కూడా. రాజపరివారానికి ఇది రహస్యగృహంగా వినియోగపడుతుందనుకుంటాను. ఇందులోకి ప్రవేశించిన శత్రువులు వాళ్ల కళ్లపడితే బ్రతికి బయటపడడం కష్టం,' మంత్రవాది చెప్పాడు.

ఆ ఇద్దరూ ఆ గదిలోంచి ప్రక్కగదిలోకి వెళ్ళడానికి ప్రయత్నించసాగారు. ఇంతలో ఎక్కడినించో ఏవో గంటలు వినిపించాయి. మంత్రవాది, జయంత్ కంగారుగా అటూ ఇటూ కదిలారు. దగ్గర్లో ఉన్న దేవాలయంలోంచి గంటలు వినిపిస్తున్నట్టున్నాయి. ఐతే ఆ గంటలు భయంకరంగా, ఏదో కొంప మునిగిపోయినట్టుగా వీళ్ళకు వినిపిస్తున్నాయి.

ఆ గదిలోనే ఓ మూలగా చీకట్లో నిలబడ్డారు మంత్రవాది, జయంత్. ఇంతలో అకస్మాత్తుగా ఆ గదిలోకి కిటికీ గుండా వెనుకటిమాదిరి కాంతి పడింది. ఇద్దరూ మరింత భయపడ్డారు.

పెద్దకోలాహలం, ఏవో అరవులు. కొందరు వ్యక్తులు ప్రక్కగదిలోకి వచ్చినట్టు ఇద్దరికీ తెలిసింది. కాని ఆ అరవులేమిటో వాళ్ళకు స్పష్టంగా వినిపించడంలేదు. గంటలశబ్దం ఆగిపోయింది. ప్రక్కగదిలోంచి అరవులుకూడా వినిపించడం లేదు. కాని ఆ వెలుగు పడుతూనే ఉంది.

అలా ఐదునిమిషాలు గడిచింది. కెవ్వుమని కేక వినిపించింది. అది స్త్రీ కంఠం. జయంత్ ఆతురతను ఆపుకోలేక కిటికీ దగ్గరికి వెళ్లి అటు చూశాడు.

రెండు స్తంభాలకు కిరణ్మయి, రెండో యువతి బంధింపబడి ఉన్నారు. వాళ్ళకు స్పృహ తెప్పించినట్టున్నారు. కిరణ్మయి తలవంచుకు నిలబడింది. వాళ్ళిద్దరికీ ఎదురుగా ఇద్దరు వ్యక్తులు చిన్నకత్తులతో భయంకరంగా నిలబడి ఉన్నారు. ఆ వెనుక కాగడా పట్టుకుని ఒక మనిషి నుంచున్నాడు.

రెండో యువతి భుజంమీద పెద్ద గాయం ఏర్పడింది. రక్తం పొర్లుకువస్తోంది. ఆ వ్యక్తి కత్తితో పొడిచిఉంటాడు. ఆమె కేక పెట్టిఉంటుంది.

జయంత్ చూస్తుండగానే కిరణ్మయి ముందున్న వ్యక్తి కత్తి పైకెత్తి ముందుకు కదిలాడు. జయంత్ ఆ దృశ్యం చూడలేకపోయాడు. ఆవేశంలో సర్వం మరచిపోయాడు. 'ఆగు' అని పెద్దకేక పెట్టాడు.

ఆ కేక అన్ని గదుల్లోను ప్రతిధ్వనించింది. అవతలి గది లోని వ్యక్తులు వెనక్కి తిరిగి చూశారు. చింతనిప్పుల్లాఉన్న వాళ్ల కళ్లు కోపంతో మరింత మండిపోయాయి.

జయంత్ క్షణంలో కత్తిదూసి భయంకరంగా గర్జిస్తూ తలుపు తోసుకుని అవతలి గదిలోకి దూకాడు. మంత్రవాది కూడా అతనిని అనుసరించక తప్పలేదు. తన గండుమీసాల నొకసారి సవరించుకుని కత్తిదూసి తాను కూడా అవతలి గది లోకి ప్రవేశించాడు.

మళ్లీ గుడిగంటలు మ్రోగాయి. ఆ విచిత్రధ్వని అన్ని ప్రక్కలా వ్యాపించింది. అంతలో కత్తులుదూసి వందలకొలది భటులు ఆ గదిలోకి చొచ్చుకువచ్చారు. భయంకర యుద్ధం ఆరంభమైంది. ఒంటరిగా జయంత్ అనేకమంది భటులను ఎదుర్కొన్నాడు. మంత్రవాది కూడా కత్తియుద్ధంలో సామాన్యుడు కాదు.

మంత్రవాదిని, జయంత్‌ను చూడగానే కిరణ్మయి ముఖం వికసించినా ఏదో భయం ఆమె నింకా వదలనేలేదు. తనె లాగో ప్రాణాలకు తెగించే ఆ గృహంలోకి ప్రవేశించింది. కాని ఇప్పుడు తనకోసం పోరాడుతున్న ఈ ఇద్దరూ ఎన్ని కష్టాలపాలవవలసి వస్తుందో!

ఎంత బలవంతులైనా ప్రవాహంలా వచ్చి పడుతున్న సైన్యాన్ని ఇద్దరు ఎంతసేపని ఎదుర్కొ గలరు! అలసిపోయిన

జయంత్‌ను, మంత్రవాదిని ఆ భటులు పట్టుకు బంధించారు. 'ముందు వీళ్ల పని పట్టాలి.' అంటూ వాళ్లందరూ వాళ్ళిద్దరినీ అక్కడినించి మరో గదిలోకి తీసుకువెళ్ళారు. ఇదంతా చూడలేక కిరణ్మయి క్షోభతో కళ్ళు మూసుకుంది.

## 10

అది కీకారణ్యం. కాకులు దూరడానికి కూడా ఏమాత్రం సందు లేనంతగా దట్టంగా చెట్లు వ్యాపించి ఉన్నాయి. ఆ చెట్లమధ్యగా ఒకే ఒకత్రోవ ఉంది. ఆ త్రోవనుకూడా పైన చెట్లు కప్పివేస్తున్నాయి. పట్టపగలుకూడా అడవి అంతటా చీకటిగా ఉంది.

ఆ అరణ్యంగుండా కాళి, లావణ్య గుఱ్ఱాలమీద ప్రయాణం చేస్తున్నారు. ఏదో గమ్యస్థానం చేరడంకోసం కాబోలు చాలా వేగంగా వెళ్తున్నారు. అనేక వంకరలు తిరుగుతూ చెట్లమధ్యగా గుట్టల మధ్యగా సాగిపోతున్న ఆదారిని అంత వేగంగా గుఱ్ఱాలను నడపడం సామాన్యులకు సాధ్యమయ్యే పనికాదు.

'మనం ఎంతోకష్టపడి కిరణ్మయిని శూరసేనుడి చేతులలోనుండి విడిపించాం. వినా లాభం లేకపోయింది. పాపం కిరణ్మయి రాయదుర్గంకోటలో ఎన్నిబాధలు పడుతోందో,' అన్నది లావణ్య జాలిగా.

'అన్నీ మనం అనుకున్నట్టు జరగవు. మనమొకటితలిస్తే వేరొకటి జరుగుతుంది. ఇప్పుడు మనం బాధపడికూడా లాభం లేదు. నరేంద్రమహారాజు సైన్యం రాయదుర్గంమీద దండెత్తడానికి సిద్ధంగా వెళ్లి కూర్చుంది. ప్రతాప్, జయంత్, తంత్రవహి, మంత్రవాది అందరూ అక్కడే ఉన్నారు.

మహారాజు గారుకూడా స్వయంగా సైన్యంతో పాటు వెళ్ళారు. కిరణ్మయిని విడిపించే ప్రయత్నంలోనే వాళ్లు ఉండి ఉంటారు,' కాళి అంది.

'ఈ సంగతులన్నీ నీకెలా తెలిశాయి?'

'ఇందుకేగా ఇన్నిరోజులుపట్టింది. బాబాజీ దగ్గర నుండి కొన్ని సంగతులు తెలుసుకొన్నాను. మరికొన్ని విషయాలు వేరేవిధాల ప్రయత్నించి గ్రహించాను.'

'రాయదుర్గం చాలా విచిత్రమైందని విన్నాను. దానిని ఆక్రమించుకోవడం ఎంతటివారికైనా సాధ్యంకాదట. అటు వంటప్పుడు నరేంద్ర మహారాజు సైనికులు సులభంగా ఆ కోటను ఆక్రమించుకోవడం సాధ్యపడదేమో! అలాంటప్పుడు కిరణ్మయిమీద ఈ మధ్యకాలంలో రాయదుర్గంవాళ్ళు ఎట్టి అఘాయిత్యమైనా తలపెట్టవచ్చుగా.'

కాళి నవ్వింది. ఆ నవ్వులో ధైర్యం ప్రతిబింబిస్తోంది.

'రాయదుర్గం రాజకుమారుడు కిశోర్‌ను మంత్రవాది అపహరించి తీసుకువచ్చాడు. అతనిప్పుడు నరేంద్ర మహారాజుకు బందీగా ఉన్నాడు. కిరణ్మయికి వాళ్లు అపచారంచేస్తే ఇక్కడ కిశోర్ ప్రతిఫలం అనుభవించాల్సి వస్తుంది.'

లావణ్యకూడా ఆనందంగా మందహాసం చేసింది.

'తగిన ప్రతీకారం జరిగిందన్నమాట.'

'ఔను, ఆ తర్వాతి విషయాలే ఇంకా నాకు తెలియలేదు. స్వయంగా మనం వెళ్ళి తెలుసుకోవలసిందే.'

'కిరణ్మయి కోటలో ఎక్కడ బంధింపబడి ఉన్నదీ నీకు తెలుసా?'

'తెలియకేం? అక్కడికి మార్గంకూడా నాకు తెలుసు కష్టపడకుండానే సునాయాసంగా మనం అక్కడికి చేరుకో

గలం. ఆదేదారిన మనం కిరణ్మయిని విడిపించి తీసుకు రావాలి.'

'అందుకు మనం ప్రయత్నిస్తున్నాం. చివరి కెలా జరుగు తుందో ఎవరు చెప్పగలరు. మానవ ప్రయత్నాలు ఫలిస్తా యన్న నమ్మకం ఏమిటి!'

'ఐనా ప్రయత్నించకుండా మానలేంగా.'

ఇద్దరూ ఏవేవో విషయాలు మాట్లాడుకుంటూ గబగబా ముందుకు సాగిపోతున్నారు. ఇంతలో ఎక్కడినించో మరో గుర్రం వస్తున్న చప్పుడు వినిపించింది.

'వెనకనించి కాదు. ముందునించే,' అన్నది కాళి.

'ఔను. ఎవరో మనకెదురుగా వస్తున్నట్టున్నారు. చెట్ల చాటునుండి కనిపించడం లేదు.''

'మనం ఓ ప్రక్కగా ఆగి దాక్కుంటే మంచిదనుకుం టాను,' కాళి అన్నది.

ఇద్దరూ తమ గుర్రాలను దారి ప్రక్కనే ఉన్న ఒక పెద్ద చెట్టు వెనక్కి పోనిచ్చారు. గుర్రాలక్కడ నిలబడిపోయినాయి. ఆగంతకుని కోసం ఇద్దరూ ఎదురు చూడసాగారు.

లావణ్య చిన్నకత్తిని చేతిలోకి తీసుకుంది.

'ఆ వచ్చేవ్యక్తివల్ల' మనకు కొన్ని రహస్యాలు తెలియ వచ్చు. శత్రుపక్షంలోని వాళ్ళయితే మనం ముందుగానే సిద్ధంగా ఉండడం మంచిది.'

కాసేపటికి ఒక గుఱ్ఱం వాళ్ళకంటపడింది. కాళి దానిపై ఉన్నవ్యక్తి ఎవరా అని పరీక్షగా చూసింది. ఆమెకూడా యువతి. కాని ఎవరైందీ సరిగా తెలియదు.

'సరే, ఎవరైందీ నయ భయాలద్వారా తెలుసుకుందాం. ఎక్కడినించి వస్తున్నదో, ఈ దారిన ఎక్కడికి వెళ్తున్నదో తెలుసుకోవడం అవసరమనుకుంటాను,' లావణ్య అంది.

ఆ యువతి ప్రక్కలకు చూడనేలేదు. గుర్రం తిన్నగా ముందుకు దూసుకుపోయింది. అంతే. క్షణంలో లావణ్య చేతిలో ఉన్న చిన్న కత్తి ఆ గుర్రంకాలులో దిగిపోయింది.

గుర్రం అకస్మాత్తుగా ఆగిపోవడంతో పైనున్న యువతి కంగారు పడింది. అది ఆగడానికి కారణం ఆమెకి తెలియదు. ఎంత అదలించినా గుర్రం కదలడంలేదు. ఆ యువతి మరింత కంగారుగా గుర్రంమీదనించి దిగింది. గుర్రం కాలులో దిగిఉన్న కత్తిని చూడగానే భయంతో ఆమె వెనక్కి చూసింది.

వెనక గుర్రాలమీద నిలబడిఉన్న ఇద్దరు యువతులను చూడగానే ఆమె ప్రాణాలు పైనే పోయినాయి.

'నా గుర్రాన్ని ఎందుకాపారు?' ఆమె నెమ్మదిగా అడిగింది.

'నువ్వెక్కడినించి వస్తున్నావో చెప్పు,' కాళీ గర్జించింది.

'రాయదుర్గం నించి.'

కాళీ లావణ్యవంక చూసింది. సంతృప్తిగా ఓసారి మళ్ళీ అడిగింది.

'ఎక్కడికి వెళ్తున్నావ్?'

'ఇవన్నీ అడగడానికి మీరెవరు? నేను చెప్పను,' ఆ యువతి ఎదురుతిరిగింది.

'చెప్పకపోతే ప్రాణాలమీద ఆశ వదలుకోవలసివస్తుంది.' కాళీ తిరిగి గర్జించింది.

ఆ యువతి భయపడింది. శరీరం కంపించింది.

'ఈ ఉత్తరం ఒకచోట ఇవ్వడానికి నేను వెళ్తున్నాను. ఆ ఇల్లు ఈ దగ్గర్లోనే ఒక చెరువుమధ్య ఉంది. ఈ ఉత్త

రాన్ని రాయదుర్గంలోని ఒకామె నాకిచ్చింది,' అన్నదా యువతి ఒక ఉత్తరాన్ని ఎక్కడినించో తీసి కాళికిస్తూ.

'నీ పేరు?' లావణ్య అడిగింది.

'జమున.'

కాళి ఆ ఉత్తరం చదవడంలో నిమగ్నురాలై పోయింది. ఆ ఉత్తరం ఆమెకు ఆశ్చర్యకరంగా ఉంది.

'కిరణ్మయి చిత్రగృహంలో చిక్కుకు పోయింది. కుంతి కూడా ఆమెతోపాటు ఉంది. ఆ ఇద్దరినీ అక్కడి భటులు బంధించినట్టు తెలుస్తోంది. జయంత్ కూడ చిత్రగృహంలో ప్రవేశించినట్టు తెలుస్తోంది. ప్రతాప్ మీ దగ్గర ఉన్నాడని తెలిసి సంతోషిస్తున్నారు. ఇంకేమీ విశేషాలు లేవు. తర్వాతి సంగతులు రెండు మూడు రోజుల్లో తెలియ చేస్తాను'

'ఈ ఉత్తరం ఎవరిచ్చారు నీకు?' అని ఆయువతిని అడుగుతూ కాళి ఆ ఉత్తరాన్ని లావణ్య కందించింది. లావణ్య కూడా ఆ ఉత్తరం పూర్తిగా చదివింది.

'ఆమె పేరు నాకు తెలియదు.'

'నీ దేవూరు?'

'రాయదుర్గం.'

'ఐతే మాతో రా. మేం అక్కడికే వెళ్తున్నాం,' అన్నది కాళి.

'కాని నా గుర్రం నడవడుగా,' ఆ యువతి బాధగా అన్నది.

'ఆ యువతితో మనకేం అవసరం లేదు. కావలసిన సంగతులు తెలిశాయి. మనం వెంటనే అక్కడికి చేరుకో

వాలి. వాళ్ళేం ఆపదలో ఉన్నారో,' అని తొందరపెట్టింది లావణ్య.

కాళి కాసేపాలోచించింది. వెంటనే ఆ యువతి కేసి తిరిగి అడిగింది.

'నువ్వు వెళ్ళే చోటు ఇక్కడికి దగ్గరేనా?'

'ఔను. రెండు క్రోసులుంటుందేమో.'

కాళి లావణ్య వైపు తిరిగింది. నెమ్మదిగా ఆమెతో ఇలా అంది.

'ప్రతాప్‌గారు ఏదో పెద్ద ఆపదలో చిక్కుకున్నట్లు నాకనిపిస్తోంది. రాజు దుర్గం నేను వెళ్తాను. అక్కడి విష యాలు నేను చూసుకుంటాను. కావాలంటే అక్కడ నాకు సహాయం చేసే వాళ్లు చాలా మంది ఉన్నారు. సరేంద్ర మహారాజు సైన్యం, గూఢ చారులు అక్కడే ఉన్నారుగా. మీరు మాత్రం ఇప్పుడొక పని చెయ్యాలి.

ఏమిటది? లావణ్య ఆతురతగా అడిగింది.

ఈమెను వెంట పెట్టుకుని మీరు ఆమె వెళ్లబోయే ఇంటి దగ్గరికి వెళ్ళాలి. జాగ్రత్తగా తెలివి తేటలతో ఆ విష యాలు తెలుసుకోవాలి. ప్రతాప్‌ను ఏవిధంగానైనా రక్షిం చాల్సిన బాధ్యత మీది,' కాళి అన్నది.

లావణ్య అందుకంగీకరించింది.

'మీరు చేయబోయే పనిలో బలపరాక్రమాలకంటే తెలివితేటలు ఎక్కువ ఉపయోగించాలి. ఈ యువతిని కూడా మనం నమ్మడానికి వీలులేదు. ఆ ఇల్లెక్కడో తెలుసు

కున్న తర్వాత ,చంపివెయ్యడం మంచిది,' కాళి లావణ్య చెవిలో రహస్యంగా అంది.

లావణ్య ఆ యువతిని తన గుర్రం మీద ముందు కూర్చో పెట్టుకుని ఆమె చూపిన దారిని బయలుదేరి వెళ్ళిపోయింది.

కాళికూడా తన గుర్రం మీద రాయదుర్గానికి బయలుదేరింది. సాయంకాలం అంతరించి చీకటిపడే వేళకు ఆమె రాయదుర్గం సమీపానికి వచ్చింది. గుర్రాన్ని అక్కడ వదలి కోట వైపు నడక సాగించింది. కాసేపటికి కొండలచాటుగా మసక చీకటిలో మాయమైపోయింది.

---

కిరణ్మయిని విడిపించడానికి వెళ్ళిన కాళి ఏం చేసింది? చిత్రగృహంలో బంధింపబడిన జయంత్, మంత్రవాది ఏమయ్యారు? ప్రతాప్ ఎలాంటి చిక్కుల్లోపడ్డాడు? తర్వాతఏంజరిగింది?మొదలైన విషయాలు ''మహామాయ" నాలుగవ పుస్తకం

• 'మభయస"లో చదవండి.

## ఏజెంట్లకు, పాఠకులకు

ఇంతవరకు ఇతర ప్రెస్సులలో ముద్రించవలసి వచ్చి నందున పుస్తకాలు సకాలంలో అందించలేక పోయాం. అందుకు క్షంతవ్యులం. ఇప్పుడు స్వంతప్రెస్సుకు ఏర్పాట్లు జరిగాయని తెలియచేయడానికి సంతోషిస్తున్నాం. సెప్టెంబరు నెల నుండి ప్రకటించిన ప్రకారం సకాలంలో పుస్తకాలు మీకు అందించగలమని హామీ ఇస్తున్నాం.

ఈ నెల వెలువడవలసిన

### మహామాయ—4 మయసభ

సెప్టెంబరు 15 వ తారీఖున తప్పక వెలువడుతుంది. ఆర్డర్లు, డబ్బు పంపవలసిన ఏజెంట్లు వెంటనే పంపవలసిందిగా కోరుతున్నాం.

### మహామాయ_5 వక్రరేఖ

సెప్టెంబరు 30 వ తారీఖున తప్పక వెలువడుతుంది. సొమ్ముతోపాటు ఆర్డర్లు పంప వలసిందిగా కోరుతున్నాం.

ఇకముందు ప్రతి నెల 15, 30 తారీఖులలో మహామాయ సీరియల్‌లో రెండు పుస్తకాలు సక్రమంగా వెలువడతాయి.

విజ్ఞాన సాహితి
టి. నగర్ :: మద్రాసు—17.

# మా ఇతర నవలలు

# ప్రేమకోసం

**సాంఘిక నవల :: రచన-కనకమేడల వెల: రూ. 1-0-0**

"చక్కని ఇతి వృత్తంతోనూ, మంచి పాత్ర పోషణతోనూ రచించబడింది ఈ నవల. అక్కడక్కడ పాత్రల మనస్తత్వాలలో కలిగే మార్పులను చిత్రించాడు రచయిత. ముఖ్యంగా ఈ నవలలో మాలతి పాత్ర మంచి పద్ధతిలో చిత్రించ బడింది. వదినయైన మాలతికి మఱది రాంబాబు పైగల వాత్సల్యం చక్కగా నిరూపించ బడింది."

స్రవంతి, జూలై' 56

50 ప్రతులు మాత్రమే ఉన్నాయి. ఏజెంట్లు, పాఠకులు కావలసిన వారు త్వరపడి తెప్పించుకోండి.

# దాగని రహస్యం

**ఈ నవల ప్రతులన్నీ ఐపోయాయి. ఎవరూ పీటికి డబ్బుపంప వద్దని మనవి. పంపినవారి డబ్బు ఇతర పుస్తకాలకు ఎడ్జస్టు చేసుకోగలం.**

| | |
|---|---|
| మహామాయ—1 | అర్ధరాత్రి |
| మహామాయ—2 | రక్తదాహం |

తమవద్ద ప్రతులు ఐపోయిన ఏజెంట్లు తిరిగి వెంటనే డబ్బు పంపి తెప్పించుకోండి.

## విజ్ఞాన సాహితి

టి. నగర్ :: మద్రాసు-17.

## మా ఇతర ప్రచురణలు

# గీతాంజలి

విశ్వకవి రవీంద్రుని నోబెల్ బహుమతి నందిన ప్రపంచ ప్రఖ్యాత మహాకావ్యానికి పాటల రూపంలో కనకమేడల తెలుగు అనువాదం. ప్రముఖులతోను, పత్రికలతోను విశేషంగా ప్రశంసింప బడినది.

వెల రూ. 1-0-0

# కథానిక

## 1,2 భాగాలు

ప్రతిభావంతులైన నవరచయితల చక్కని కథల సంపుటాలు.

ఒక్కొక్క భాగం వెల రూ. 1-0-0

# స్టేజినాటికలు

స్టేజికి అనుకూలంగా వ్రాయబడి పత్రికలతో ప్రశంసించ బడిన కనకమేడల నాటికలు. వెల రూ. 0-8-0

వెంటనే ప్రతులకు ఆర్డరివ్వండి.

# విజ్ఞాన సాహితి

టి. నగర్ : : మద్రాసు—17

**CHITRAGRUHAM** Re 0-8-0

మహామాయ

3

# చిత్రగృహం

"ఆ ఇంటికి ఎప్పుడూ తాళం వేసి ఉంటుంది. ఎవరైనా రహస్యంగా ఆ ఇంట్లో ప్రవేశించినా తిరిగి రావడం కష్టం. ఆ ఇంట్లోకి ఎవరు వెళ్తే వాళ్ల తలలు తెగి పోతాయని దాని దర్వాజా మీద వ్రాసి ఉంది. అదే చిత్ర గృహం."

*ఆ చిత్రగృహం ఎవరిదో?*

*ఎక్కడిదో?*

*ఈ మాటలు ఎవరు ఎవరితో అన్నారో?*

*ఈ పుస్తకంలో చదవండి.*

★ ★

తెలుగు పాఠకుల విశేషమైన ఆదరాభిమానాలను పొంది డిటెక్టివ్ & మిస్టరీ సాహిత్యంలో నూతన శకాన్ని ఆరంభించిన ఈ మహత్తరమైన సీరియల్ నవలలోని ప్రతిపుస్తకం మీకు తప్పక ఆనందాన్ని, వినోదాన్ని చేకూర్చగలదు.

*మీరూ ఈ పుస్తకం చదివి చూడండి.*

*తర్వాత మొదటి రెండు పుస్తకాలూ కొని చదవండి.*

**A Vignana Sahiti Publication .. Telugu.**